



నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

సోమవారం 03, మార్చి 2025


# తుమ్మల కృషితో మారుతున్న కొండ రెడ్ల జీవితాలు

2 లో..



- బీటలు బారిన భూములను పంట భూములుగా మార్చిన తుమ్మల
- గిరిజనుల బ్రతుకులలో వెలుగులను నింపిన మహా నాయకుడు....
- ఏళ్ల తరబడి ప్రజాసేవకే అంకితమైన ప్రజా బాంధవుడు..
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )- మానవ జన్మలో జననం..మరణం సహజం . ఈ జన్మలో ఎవరికి ఎంత సేవ చేసామో... ఎవరికి ఎంత మేలు చేశామో అదే ముఖ్యం. ఇంకా ప్రజా ప్రతినిధులకైతే నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ ప్రజల మన్ననలు పొందాలంటే ప్రస్తుత పరిస్థితులలో అంత సులువైన పనికాదు

## సంక్షేమ చట్టాన్ని నీరుగార్చే చర్యలను నిర్మాణ కార్మికులు తిప్పికొట్టాలి

- రూ.1500 కోట్లు కార్మికుల సంక్షేమానికి కేటాయించాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా
- ఉత్సాహంగా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మహాసభ




2 లో..

# అడుగడుగునా అన్యాయమే జరిగిందట..!?



- నకిలీ టీఆర్లు ఫోర్జరీ సంతకాలు
- రాష్ట్రస్థాయి అధికారులు విచారణకు ఆదేశం
- తప్పు చేసింది ఏఈఓ, సస్పెండయ్యింది ఏఎంసీ సెక్రెటరీనా..!
-ప్రమోషన్ల కోసం ఎంతకైనా తెగించే రకం ఏఈవోదటా..!
-తప్పుడు టీఆర్లుతో వెల టన్నుల కాటన్ ఎగుమతిపై సమగ్ర విచారణ జరిపించాలి.
- ఏఈఓని సస్పెండ్ చేయాలంటోన్న రైతుల డిమాండ్

అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) –న్యాయం నాలుగు కాళ్ల మీద నిలుస్తోందంటారు. చట్టానికి కళ్లు లేవు అని చెబుతారు. ఇవన్నీ ఒకప్పటి మన పెద్దలు సూక్తులుగా రానుకున్నారేమోనని నిరూపిస్తోంది ఇక్కడి వ్యవహారం. పీడిత రైతన్నలకు అండగా నిలుస్తూ.. తన కర్తవ్యాన్ని నిస్వార్థంగా అందించిన ఓ అధికారికి వెన్నుపోటుదార్లు పోటేశారంతే. అశ్వాపురం మండలంలో అసిస్టెంట్ అగ్రికల్చరల్ ఆఫీసర్ వని చేస్తోన్న అధికారి, మండల వరిధిలో ఓ కాటన్ ట్రేడర్ కి నకిలీ టీఆర్ లు అందించిన అవినీతి అధికారి అసాధ్యుడనే చెప్పాలి.

2 లో..

## గణేష్ టెంపుల్ లో హుండీ డబ్బుల చోరీ



2 లో..

## రమణ గట్టులో భూకబ్జా ఆరోపణలపై కాంగ్రెస్ నేత ముస్తఫా తీవ్ర ఆగ్రహం

- ఇంచు భూమి ఆక్రమించినట్లు నిరూపిస్తే రాజకీయ సన్యాసానికి సిద్ధమని సవాల్
- జిల్లా మంత్రులను బదనం చేసేందుకు బీఆర్ఎస్ నేతల తప్పుడు ప్రచారం

2 లో..



ఖమ్మం టౌన్, సూర్య న్యూస్: ఖమ్మం నగరంలోని రమణ గుట్టలో భూకబ్జా ఆరోపణలపై కాంగ్రెస్ నేత ముస్తఫా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం రమణ గుట్టలో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, 57 డివిజన్ కార్పొరేటర్ రఫీదా భర్త ముస్తఫా బి ఆర్ ఎస్ నేతలకు సవాల్ విసిరారు.

# తుమ్మల కృషితో మారుతున్న కొండరెడ్ల జీవితాలు..

మొదటి పేజీ తరువాయి

రాజకీయ జీవితం మొదలు పెట్టిన దగ్గర నుండి.. ప్రజాసేవ చేయాలంటే రాజకీయం ఒక్కటే మార్గమని తెలుగుదేశం పార్టీని ఆవిర్భావం చేసిన నందమూరి తారక రామారావు ఆశీస్సులతో రాజకీయ రంగ ప్రవేశం చేసిన ప్రస్తుత వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గ్రామాల అభివృద్ధి కోసం ప్రజా శ్రేయస్సు కోసం ఆయన పని చేసిన ప్రభుత్వాలలో మంజూరు చేసిన సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టారు . తనను నమ్మిన ప్రజల కోసం ప్రజల అవసరాలను, సమస్యలను ముందుగానే గుర్తించి ప్రజలు అడగటానికి ముందే.. ప్రజా సమస్యలను పరిష్కరించి ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. మండలంలో త్రాగునీరు, గ్రామాలలో విద్యపై దృష్టి సారించాలనే ఉద్దేశంతో ప్రతి గ్రామానికి బడి.... పల్లె గ్రామాలలో సైతం రహదారులు, బీటీ రోడ్లను ఏర్పాటు చేసిన ఘనత మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి దక్కుతుందని చెప్పవచ్చు .గ్రామాలలో ఉన్నా వాటర్ ట్యాంక్ లు, బీటీ రోడ్లు లు, స్కూళ్లు ఆయన చేసిన అభివృద్ధికి నిలువుటద్దంగా ప్రజలకు దర్శనం ఇస్తాయి. చెరువులలో ,చలమలలో నీళ్లు తీసుకొచ్చి తాగే రోజుల నుండి త్రాగునీరు కోసం బోరు బావులను ఏర్పాటు చేసి ఇళ్లల్లోకి త్రాగు నీరును అందించి ప్రజల దాహార్తిని తీర్చిన అపర భగీరథుడు మంత్రి తుమ్మల . ఈ ప్రాంత గిరిజనులు కొండారెడ్లు అన్ని రంగాలలో ముందుండాలని ప్రధాన లక్ష్యంతో గిరిజన పిల్లలు చదువుల కోసం చిన్న చిన్న పల్లె



గ్రామాలలో కూడా బడులను ఏర్పాటు చేసి విద్యా అవకాశాలను పెంచిన ఆదర్శమూర్తి .ఈ దిశలోనే అడవులలో ఎదుగు బొదుగు లేకుండా మగ్గుతున్న కొండరెడ్ల శ్రేయస్సు కోసం అడవి ఫలాలను సేకరించి అమ్ముకోవడానికి గిరిజన సహకార సంస్థ( జిసిసి) లను ఏర్పాటు చేసి గిరిజనుల పొట్ట నింపుకోవడానికి అవకాశాలు కల్పించారు. నిత్యం పేదల బ్రతుకులు మార్చడానికి ,పేదల బ్రతుకులలో వెలుగులు నింపడానికి వారి సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లి పేదల సుఖసంతోషాలతో జీవించడానికి తనదైన శైలిలో నిధులను మంజూరు చేయించి గిరిజనుల బ్రతుకులలో వెలుగులు నింపారు. ఈ దిశలోనే పూసుకుంట, కట్కూరు గిరిజనుల సమస్యలను అక్కున చేర్చుకొని వైద్య సదుపాయం కల్పించే క్రమంలో మెరుగైన వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లడానికి ఐటీడీఏ ద్వారా అంబులెన్స్ ను మంజూరు చేయించి అక్కడి గిరిజనులకే అప్పగించారు. ఆయన చల్లని చూపుతో గ్రామాలైనటువంటి కటుకూరు, పూసుకుంట గ్రామ ప్రజల జీవన విధానాలను మార్చి ఆర్థికంగా ఎదగడానికి ఎన్నో మహత్తరమైనటువంటి కార్యక్రమాలను చేపట్టారు. గత 40 సంవత్సరాలుగా సమస్య గానే ఉన్న రహదారి ఏర్పాటు కు శ్రీకారం చుట్టి జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్, ఐటీడీఏ పీవో రాహుల్ కు గిరిజన సమస్యలను వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వారికి తెలియపరిచి గిరిజనుల జీవన అభివృద్ధి కోసం వారి ఆర్థిక ఎదుగుదల కోసం బీటలు వారిన మృత భూములలో బోర్లను వేసి పామాయిల్ పంటలను సాగు చేసే విధంగా విద్యుత్ తో పాటు అన్ని సౌకర్యాలు కల్పించారు . పూసుకుంట,కట్కూరు,గ్రామాలకు సహకారం అందించాలని ఆ ఇద్దరి ప్రధాన అధికారుల వద్ద మాట తీసుకొని రహదారికున్న చిన్న చిన్న అడ్డంకులపై క్షేత్రస్థాయి అటవీ అధికారులను సైతం ఒప్పించి రహదారి పనులను ప్రారంభించారు. ఒక యజ్ఞం లా జరుగుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆశయాలకు రహదారి పనులలో చిన్నచిన్న లోపాలకు ఆద్యం పోస్తూ అతి కష్టం మీద కాంట్రాక్టు పనులు ఒప్పుకున్న కాంట్రాక్టర్లను భయభ్రాంతులకు గురిచేసి ఎన్నో ఏళ్లుగా సమస్యగా ఉన్న రహదారి పనులలో కొంతమంది అధికారులు ఆటంకం కలిగించడంతో గ్రామ గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గిరిజన గ్రామాల అభివృద్ధి కోసం గొప్ప ఆశయంతో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు రహదారి పనులకు అధికారులందరినీ సమన్వయం చేసి రహదారి పనులు నిర్వహిస్తుంటే ఇప్పుడు ఇలా పనులకు ఆటంకం కలగజేయడం గిరిజన గ్రామాల అభివృద్ధికి అడ్డుకట్ట వేయడమేనని గ్రామ గిరిజన పెద్దలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# అడుగడుగునా అన్యాయమే జరిగిందట.!?



ఆయనకు అవినీతి చేయడం, అక్రమాలకు పాల్పడటం కొత్తేమీ కాదు. ఏ మండలంలో పనిచేసిన ఆయన చేసిన అక్రమాలకు జిల్లాస్థాయి అధికారులు చర్యలు తీసుకోకపోవడంతోనే, ఆయనకు అడ్డు, అదుపు లేకుండా పోయింది.మరిన్ని వివరాల్లోకి వెళితే మండలానికి చెందిన ఏఈఓగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించిన ఆ అవినీతి ఉద్యోగి సీసీఐకి కాటన్ బదిలీ చేయాలంటే తప్పనిసరిగా క్రాఫ్ ఎంట్రీ చేసుకొని ఉన్నటువంటి రైతుకు మాత్రమే అనుమతులు ఇవ్వడానికి ఆ మండలంలో ఒక ఏఈఓ రమాదేవికి మాత్రమే అధికారికంగా అనుమతులిచ్చారు. ఎవరి ప్రోద్భలానికి లొంగకుండా, ఏవో, ఏఈఓ రమాదేవి అక్రమ వ్యాపారదారులకు సహకరించకపోవడంతో అవినీతి వైపు ప్రయాణించాడు అధికారి. కాటన్ ట్రేడర్స్ కి అభయమిచ్చి అక్రమాలకు ఏఈఓ సహకరం నేనున్నాను అధైర్య పడకండి కాటన్ ట్రేడర్స్ కి అభయమిచ్చి అక్రమాలకు సహకరించాడు ఏఈఓ ఏ అధికారి నహకరించకపోయినా నీకు నేనున్నాను, నా వాటా ఎంత అంటూ ఆ ట్రేడర్స్ కి మనోధైర్యం కల్పించి నకిలీ టీఆర్నీ పక్క మండలాల్లో అధికారులతో ఉన్న సత్సంబంధాలను ఉపయోగించుకొని వాటిని కలర్ జిరాక్స్ తీయించుకొని అశ్వాపురం మండలంలో నకిలీ టీఆర్లు అందించి సంతకం చేశాడా ఆ మనుడు ఆ ఏఈఓ.

**- ఆయన అవినీతి ఇలా బట్టబయలైంది.**

పాపం ఆయన అనుకున్నాడు. నా వాటా నా కంబంది, ఆ ట్రేడర్ అంతర్ జిల్లాలకు పత్తి అమ్ముడు పోయింది. అని పిల్లి కళ్లు మూసుకొని పాలు తాగిందనుకున్నాడు. కానీ హుందాక వ్యవహరించిన ఆయన దొంగతనంపై రాష్ట్ర స్థాయి విజిలెన్స్ ఇంటర్నల్ గా పెట్టి, ఓ రైతు ఖాతాలో సీసీఐ నిబంధన ప్రకారం రూ.10లక్షల కంటే ఎక్కువ తమ ఖాతాలలో ఉండకూడదనే నిబంధనలను ఉన్నతస్థాయి అధికారులు గోప్యంగా విచారణ చేపడితే, అక్రమ వ్యాపారులు బినామీ రైతులలో నిబంధనలకు నుంచి తమ ఖాతాల్లో లక్షల రూపాయలు జమ కావటం ఆ శాఖ విజిలెన్స్ ఏవో పై విచారణకు జిల్లా ఉన్నతాధికారులకు ఆదేశాలిచ్చారు.

**- వ్యవసాయ శాఖ ఏడిఓ విచారణ**


రాష్ట్ర స్థాయి జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం బూర్గంపాడు, అశ్వాపురం మండలాల్లో లక్షల రూపాయలు బినామీ రైతుల పేరుతో అక్రమాలు జరిగిన విషయాన్ని విచారించాల్సిందిగా ఆయన నియమించారు. జనవరి 13వ తారీకున రెండు మండలాలలో స్వయంగా రైతులను విచారించి నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ కు నివేదిక పంపించారు. సిద్ధిపేట జిన్నింగ్ మిల్లులకు వేలాది క్వింటాళ్ల పత్తి సరఫరా నకిలీ టీఆర్లతోనే జరిగిందనే దిశగా విజిలెన్స్ అధికారులు విచారణ చేపట్టాలి. అశ్వాపురం మండల ఏఈఓ కాటన్ ట్రేడర్ కి నకిలీ టీఆర్ లు జారీ చేయడంతో బూర్గంపాడు, అశ్వాపురం, టేకులపల్లి, పాల్వంచ మండలాల నుండి అక్రమంగా ఇతర జిల్లా అయిన సిద్ధిఎటలోని ఇబ్రహీంపట్నంలో గల వెంకట సాయి జిన్నింగ్ మిల్లుకు వేలాది క్వింటాళ్లు అక్రమంగా తరలించి వ్యాపారం జరిగినట్లు విషసేన్యమైన సమాచారం. న కిలీ ద్వారా జరిగిన దుశ్చర్యపై విజిలెన్స్ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

**- అధికాలపై విచారణ ముగిసినా చర్యల్లో జాప్యమేలా.?**

ఫోర్జరీ సంతకాలుచేసి, నకిలీ టీఆర్ లు జారీ చేసి కాటన్ ట్రేడర్స్ తో చేతులు కలిపి అక్రమాలకు పాల్పడిన ఆ అధికారి పై నెలలు గడుస్తున్నప్పటికీ చర్యలు తీసుకోవడంపై పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని మండల వ్యాప్తంగా రైతులు డిమాండ్ చేస్తున్నారు.

**- ఏడీఓ ఏమంటున్నారంటే**

ఏఈఓ రవి తేజ తప్పుడు ఫోర్జరీ చేసిన నకిలీ టీఆర్ లు మంజూరు విషయంలో ఉన్నతాధికారుల ఉత్తర్వుల ఆదేశం ప్రకారం విచాంచి జనవరి రెండో వారంలో జరిపి నివేదికను డీఈఓకి, రాష్ట్ర వ్యవసాయశాఖ కమిషనరేట్ కి వంపించమని. తదుపరి శాఖ పరమైన చర్యలు కమిషనర్ కార్యాలయ ఉన్నతాధికారులు తుది నిర్ణయం తీసుకుంటారని వారు తెలియజేశారు.



## రమణ గట్టులో భూకబ్జా ఆరోపణలపై కాంగ్రెస్ నేత ముస్తఫా తీవ్ర ఆగ్రహం

మొదటి పేజీ తరువాయి

కొద్దీ మంది అరాచక శక్తులు తమ పై పని కట్టుకోని దుష్ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. నిరాధారణ ఆరోపణలు చేసే వారు తాము,
ఇంచు భూమిని ఆక్రమించుకున్నట్లు నిరూపిస్తే రాజకీయ సన్యాసానికి సిద్ధమవుతామని అన్నారు. జిల్లా మంత్రులను బదనం చేసేందుకు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దొంగే దొంగ అన్నట్టు మతి భ్రమించి బిఆర్ఎస్ నేతలు చేస్తున్నా ప్రచారమే దీనికి నిదర్శనమని ఆయన అభివర్ణించారు. గత బి ఆర్ ఎస్ పాలనలో రమణగుట్టను తారా స్థాయిలో కబ్జాలు చేసి నిరుపేద ప్రజలను బెదరిస్తూ, భయభ్రాంతులకు గురిచేసి ,కబ్జాలు అక్రమాలకు తెరలేపి కటకటాల పాలైన సంగతి నగర ప్రజలకు తెలుసన్నారు.కాంగ్రెస్ పార్టీ, తమపై తప్పుడు ప్రచారం చేస్తూ అభియోగాలు మోపితే రానున్న రోజులలో ప్రజలు తగిన బుద్ధి చెపుతారని ముస్తఫా తెలియజేశారు.

## సంక్షేమ చట్టాన్ని నీరుగార్చే చర్యలను నిర్మాణ కార్మికులు తిప్పికొట్టాలి

కొత్తగూడెం/చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్ )-

నిర్మాణ రంగంలో పనిచేస్తున్న లక్షలాది మంది కార్మికులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ కె సాబీర్ పాషా, యూనియన్ అదనపు ప్రధాన కార్యదర్శి గాదె లక్ష్మీనారాయణ అన్నారు. చుంచుపల్లి మండల పరిధిలోని శ్రీ రామ ఫంక్షన్ హాల్లో ఆదివారం జరిగిన ఏఐటీయూసీ అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం నాలుగో మహాసభకు వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలోని 40 లక్షల మంది, దేశంలో ఎనిమిది కోట్ల మంది నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమాన్ని పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. మూడు దశాబ్దాలపాటు కార్మికులు, కార్మిక సంఘాలు పోరాడి సాధించుకున్న నిర్మాణ రంగ సంక్షేమ చట్టంను ప్రభుత్వాలు నిరుగారుస్తున్నాయన్నారు. కార్మికులు రెక్కలు ముక్కలు చేసుకొని ప్రభుత్వ ఖజానాకు జమ చేస్తున్న కోట్లాది రూపాయల రిజిస్టేషన్ ఫీజును కార్మికుల సంక్షేమం కోసం కాకుండా ఉన్నత వర్గాల సేవలకు దారిమళ్లించడం దారుణమన్నారు. కార్మికులకు అందించే కనీస సహాయమైన వివాహం, ప్రసూతి, మరణానంతరం నిధులు ఇవ్వకుండా నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారని అన్నారు. సంక్షేమ చట్టం ప్రకారం సహాయానికి కార్మికుల నుంచి అందుతున్న దరఖాస్తులను బుట్టదాఖలు చేస్తున్నారన్నారు. వేలాది మంది కార్మికులు చట్టప్రకారం రిజిస్ట్రేషన్ చేయించుకుంటే గుర్తింపు కార్డులు జారీ చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. సంక్షేమ చట్టం అమలులో, నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో కార్మిక శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, అప్పుడప్పుడు ప్రభుత్వం అరకొర విడుదల చేస్తున్న నిధులను సైతం కార్మికులకు అందించకుండా ఖాజేస్తున్న సంఘటనలు చోటుచేసుకుంటున్నాయన్నారు. గుర్తింపు పొందిన జాతీయ, ప్రాంతీయ కార్మిక సంఘాలను సంక్షే మబోర్డులు సభ్యులుగా తీసుకోవాలన్న నిబందనను తుంగలో తొక్కుతున్నారని విమర్శించారు. సంక్షేమ బోర్డు కొనసాగింపు, ధరలకు అనుగుణంగా వేతనాలు, కూలికోసం, అడ్డాలవద్ద సౌకర్యాలకు కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని డిమాండ్ చేశారు. కేంద్ర బడ్జెట్లో రూ.1500కోట్లు సంక్షేమ బోర్డుకు కేటాయించాలని, ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో భవన నిర్మాణ కార్మికులకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. సురేందర్ రెడ్డి, కోరే కృష్ణ, గుంటి మల్లేష్ అధ్యక్షతన జరిగిన మహాసభలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కంచర్ల జమలయ్య, నరాటి ప్రసాద్, నాయకులు వాసిరెడ్డి మురళి, వేల్పుల మల్లికార్జున్, పోగుల కోటేశ్వర్ రావు, సర్వ కృష్ణ, సిల్వేరు నర్సింహా రావు, గడ్డం భాస్కర్, వి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ టెంపుల్ లో హుండీ డబ్బుల చోరీ

**కొత్తగూడెం క్రైమ్ సూర్య (మేజర్ న్యూస్ )**-కొత్తగూడెం పట్టణంలోని ఎంజీ రోడ్డు వద్ద ఉన్న శ్రీ విజయ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానం(గణేష్ టెంపుల్) లో శనివారం అర్ధరాత్రి హుండీ పగలగొట్టి నగదును చోరీ చేసిన ఘటన చోటు చేసుకుంది. ఆదివారం ఉదయం ఆలయ సిబ్బంది ఆలయంలోకి ప్రవేశించేలోగా నవగ్రహాల ముందు ఉన్న హుండీ దిమ్మె తో సహ తొలగించినట్లు గుర్తించి విషయాన్ని ఆలయ ఈఓ రాజనీకుమారికి సమాచారం అందించారు. ఆలయంలో సీసీ కెమెరాలు ఉన్నప్పటికీ దుండగుడు లోనికి ప్రవేశించి హుండీని పగలగొట్టినట్లుగా ఆనవాళ్లు ఉన్నాయి. ఆలయ ఈఓ రజనీకుమారి వచ్చి చూసేలోగా ఆ దిమ్మె, అద్దాల మండపం వెనక భాగంలో పగల కొట్టి, హుండీ కార్యాలయం దాబా పై భాగంలో చుట్టూ చిల్లరతో పడి ఉండటాన్ని గుర్తించింది. వెంటనే ఆమె విషయాన్ని పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న త్రీ టౌన్ ఎస్ఐ పురుషోత్తం హుటాహుటిన సంఘటనాస్థలానికి తమ సిబ్బందితో చేరుకున్నారు. ఘటన జరిగిన తీరును పరిశీలించారు. ఆలయ ఈఓ రాజనీకుమారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం 03, మార్చి 2025

# స్ఫూర్తి ప్రదాత స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాద రావు : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)–** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో శాసనసభకు వన్నె తెచ్చిన మాజీ స్పీకర్, స్వర్గీయ నేత దుద్దిళ్ళ శ్రీపాదరావు అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. ఆయన జయంతి సందర్భంగా ఆదివారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశం మందిరం లో ఏర్పాటు చేసిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ తో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ%రా% స్వర్గీయ శ్రీపాద రావు న్యాయవాదిగా ప్రజలకు మంచి సేవలు అందించారని, ఆయన రాజకీయ ప్రస్థానంలో మొదటిగా సర్పంచ్ గా రెండు సార్లు ఎన్నికై తదుపరి మహాదేవపూర్ సమితి అధ్యక్షుడిగా ఎన్నికైయ్యారని చెప్పారు. 1984 ఎన్నికల్లో మొదటి సారి మంథని నుంచి శాసన సభ్యులుగా పోటీ చేసి విజయం సాధించి 3 సార్లు శాసన సభ్యునిగా ఎన్నికైనట్లు తెలిపారు. 1994 లో ఓటమి పాలు అయినప్పటికీ



ప్రజల మధ్యనే ఉంటూ ఎన్నో సేవలు అందించడం అలాగే 1999 ఏప్రిల్ 13న మహదేవపూర్ మండలం అన్నారంకు తన అనుచర వర్గంతో వెళ్లి వస్తున్న క్రమంలో మార్గమధ్యంలోని అడవుల్లో ఆయన వాహనాన్ని నక్సల్స్ ఆపివేసి, ఆయనతో మాట్లాడాలని చెప్పి లోపలికి తీసుకెళ్లి కరుకు తుపాకీ తూటాలతో విగత జీవున్ని చేశారు. ఆయన మరణించిన... ఇప్పటికీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడు అని కలెక్టర్ అన్నారు. అధికారులు మహనీయుని గురించి కింది స్థాయి సిబ్బందికి కూడా తెలపాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో సిపిఓ సంజీవరావు, బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, జిల్లా క్రీడా శాఖ అధికారి పరంధామ రెడ్డి, డిఎం సివిల్ సప్లైస్ త్రినాధ్ బాబు , మైనింగ్ శాఖ అధికారి దినేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఐ ఎన్ టి సి లో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల చేరిక

**-కార్మిక నేత జనక్ ప్రసాద్ విధానాలకు ఆకర్షితులైన కార్మికులు**



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–సింగరేణి కాలరీస్ కంపెనీలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ మరియు కాంట్రాక్టు కార్మికులు ఐఎన్టియుసి నేత జనక్ ప్రసాద్ అవలంబిస్తున్న కార్మిక సంక్షేమ విధానాలకు ఆకర్షితులై ఇల్లందు బ్రాంచ్ ఐ ఎన్ టి సి లో చేరారని యూనియన్ ప్రధాన కార్యదర్శి గోచికొండ సత్యనారాయణ తెలిపారు. ఇల్లందు ఏరియాలోని ప్రధాన ఏరియా ఆస్పత్రి కాంట్రాక్ట్ ఉద్యోగులు, అంబులెన్స్ డ్రైవర్లు సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ యూనియన్ లో చేరారని అన్నారు. యూనియన్ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ పదవి బాధ్యతలు చేపట్టిన నాటి నుండి సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టర్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల సాధన కోసం కృషి చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా జరిగిన చేరిక సమావేశంలో ముఖ్యఅతిథిగా ఐ ఎన్ టి యు సి ఇల్లందు బ్రాంచ్ ఉపాధ్యక్షులు జె వెంకటేశ్వర్లు హాజరయ్యారని, కాంట్రాక్టు ఉద్యోగులు అంబులెన్స్ డ్రైవర్లు 8 మంది చేరినట్లు ఆయన తెలిపారు. చేరిన వారిలో సమ్మయ్య, దినేష్ ,వేణుగోపాల్, మహేష్ రాజు, రాజేష్,రవి ఉన్నారని, హాస్పిటల్ ,పిట్ సెక్రెటరీ పి కృష్ణమూర్తి, నరేష్ లు కూడా సమావేశంలో పాల్గొన్నారని తెలిపారు.

# ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో జక్కిడి శివ చరణ్ రెడ్డి జన్మదిన వేడుకలు



ఇల్లందు సూర్య ( మెజర్ న్యూస్)–యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఈసం లక్ష్మణ్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కడి శివ చరణ్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి.ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ వెంకటేష్, నియోజకవర్గ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ డానియల్ ఇల్లందు యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఈసం లక్ష్మణ్ హాజరయ్యారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పాలు, పండ్లు, భోజనం అందించారు. ఇంకా ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రెటరీ వెంకటేష్, జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, బండి ఆనంద్, ప్రేమ్, మేకల రాజేష్, వీర, సాగర్, చింతా కళ్యాణ్, ప్రమోద్, డేర్ బాయ్స్ యూత్, పట్టణ మండల యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# ప్రారంభమైన రంజాన్ మాసపు ఉపవాసా(రోజా)లు

- శనివారం ప్రాంభమైన ప్రత్యేక తరావిహ్ నమాజ్
- సామూహిక ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లిం సోదరులు



జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)–రంజాన్ మాసపు నెలవంక శనివారం సాయంత్రం కనిపించడంతో ముస్లిం సోదరులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.శనివారం రాత్రి నుంచి రంజాన్ నెలలో చేయబడే ప్రత్యేక తరావిహ్ నమాజ్ ప్రారంభమైంది.పవిత్ర రంజాన్ మాసపు ఉపవాస దీక్ష(రోజ)లు ఆదివారం తెల్లవారుజాము నుండి ప్రారంభమైయ్యాయి.నెలవంక కనిపించడంతో ముస్లింలు ఉపవాస దీక్షలు,ప్రత్యేక తరావిహ్ నమాజ్,జాకాత్, ఫిత్రా లకు ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తారు.ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ రంజాన్ నెల లోనే అవతరించిందని ముస్లింలు విశ్వసిస్తారు.రాత్రుళ్లలో ప్రత్యేక తరావిహ్ నమాజ్ లొ హాఫిజ్,ఆలీమ్ లు ఖురాన్ పఠనం ప్రారంభింరు.రంజాన్ నెల సందర్బంగా మండలంలోని మసీదులను రంగులు వేసి సుందరంగా అలంకరించారు.ముస్లిం సోదరులు తెల్లవారుజాము సహరి నుంచి సాయంత్రం ఇఫ్తార్ వరకు ఉపవాసదీక్షలు క్రమం తప్పకుండా పాటిస్తారు.బీదల పట్ల సోదర భావం కలిగి ఉండాలని,వారికి తమ ఇస్లాం నిబంధనల్లో సూచించిన విధంగా ఆర్థిక సహాయం చెయ్యాలనే సంకల్పంతొ ఉండాలని మౌల్వి,హాఫిజ్, ఆలీమ్ లు సూచిస్తుంటారు.ఈ రంజాన్ నెలలో వెయ్యి రాత్రుల కంటే పవిత్రమైన రాత్రిగా షబ్బే ఖదర్ పేర్కొంటారని,ఈ రాత్రిలో ముస్లింలు నిద్ర పోకుండా ఖురాన్ పఠణం,అల్లాహ్ స్మరణ(తస్బి)తహజుద్ చేస్తూ జాగారం ఉంటారని తెలిపారు.ఆదివారం మొదటి రోజు మసీదులలో సామూహిక ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# ఇంటి పన్ను, నీటి పన్నులు ఇంటి వద్ద నుండే చెల్లించండి

**- ఇల్లందు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్**



ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–ఇంటి, నీటి పన్నులు, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు ఇంటి వద్ద నుండి చెల్లించవచ్చునని మున్సిపల్ కమిషనర్ చింత శ్రీకాంత్ తెలిపారు. పన్నులను సకాలంలో చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. పన్నులు చెల్లించే విషయంలో సహాయం కోసం 955 019 0681 నెంబర్కు కాల్ చేసి తెలుసుకోవాలని సూచించారు. పట్టణ ప్రజలు సకాలంలో పన్నులను చెల్లించినట్లయితే పట్టణ అభివృద్ధితో పాటు ఉద్యోగుల జీతభత్యాలను సకాలంలో అందించగలుగుతామని అన్నారు.

# గిరిజన దర్బార్ధి కు అధికారులు సమయానికి హాజరు కావాలి

భద్రాచలం ఐటిడిఏ,సూర్య (మేజర్ న్యూస్ )–భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.



# రాజకీయ దురంధరుడు దుదిల్ల శ్రీపాదరావు

**– ఐటిడిఏ ఏసీఎంవో రమణయ్య**





**భద్రాచలం ,సూర్య (మేజర్ న్యూస్ )** –ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఉన్నప్పుడు రాజకీయ దురంధరుడు కీర్తిశేషులు అయిన శ్రీపాదరావు శాసనసభ స్పీకర్ గా వ్యవహరించి, అధికార ప్రతిపక్ష పార్టీ నాయకులతో మంచి పేరు తెచ్చుకున్న మహెూన్నత వ్యక్తి, ఎస్సీ, ఎస్టీ కులాల అభ్యున్నతికి పాటుపడి అనేక సేవా కార్యక్రమం నిర్వహించిన మహనీయుడు శ్రీపాద రావు అని ఐ టి డి ఏ ప్రాజెక్ట్ మానిటరింగ్ విభాగపు ఏసీఎంవో రమణయ్య అన్నారు. ఆదివారం నాడు ఐటీడీఏ కార్యాలయపు సమావేశ మందిరంలో మాజీ లోక్సభ స్పీకర్ దుదిల్ల శ్రీపాదరావు 90 వ జయంతి ఉత్సవాలు సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మరియు సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అధికారిక పనులపై వెళ్లినందున వారి ఆదేశానుసారం, ఐటీడీఏ సిబ్బంది సమక్షంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీపాదరావు 1935 సంవత్సరంలో మార్చి 2న ధన్వాడ గ్రామం, కాటారం మండలం, జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలంగాణలో మౌళి పటేల్ రాధాకృష్ణయ్య, కమలామయి దంపతులకు జన్మించారు. ప్రాథమిక విద్య ధనవాడ గ్రామంలో పూర్తిచేసి, ఎస్ఎస్సి వరకు మంథని లోని బావ సువర్ణ చంటయ్య ఇంట్లో ఉండి పూర్తి చేశారని. ఇంటర్, డిగ్రీ హైదరాబాదులో పూర్తి చేశారు. ఆదిలాబాద్ జిల్లాలో పంచాయతీ ఇన్స్పెక్టర్గా ఉద్యోగం చేశారు. ఆ తర్వాత నాగపూర్ లో ప్రజలకు సేవ చేయాలనే తలంపుతో ఎల్.ఎల్.బి పూర్తి చేసి ప్రాక్టీస్ పెట్టారు. తండ్రి మరణాంతరం సొంత ఊరికి వచ్చిన శ్రీపాదరావు వ్యవసాయమే వృత్తిగా చేసుకుని గ్రామంలో నివసించారు. నాయకత్వ లక్షణాలు పునికి పుచ్చుకున్న శ్రీపాదరావు రెండుసార్లు గ్రామ సర్పంచ్ గా ఎన్నుకోబడ్డారు. మహాదేవపూర్ సమితి అధ్యక్షుని గా ఎన్నికైన తర్వాత ఎల్ ఎం బి చైర్మన్ పదవికి మంథని నుండి గెలిచారు. 1984 శాసనసభ ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం లభించింది. శ్రీపాదరావు విజయం సాధించారు. ఆ తర్వాత జరిగిన శాసనసభ ఎన్నికల్లో మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన ఆయనకు అందరి మద్దతుతో శాసనసభ స్పీకర్ పదవిని అధిష్టించారు. 1999 ఏప్రిల్ 13న మహదేవపూర్ మండలం అన్నారం గ్రామంలో పరమపదించాడని, గత ప్రభుత్వం ఇతని పేరు మీద గుర్తుగా ఉండాలని శ్రీపాద ప్రాజెక్టును కూడా నిర్మించినట్లు ఆయన అన్నారు. అటువంటి మహనీయుడు చూపిన మార్గంలో మనమందరం నడిచి మన ఉద్యోగ ధర్మాన్ని గిరిజన ప్రజల సంక్షేమానికి పాటుపడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ ప్రభాకర్ రావు, టీఏ శ్రీనివాస్ రావు, మేనేజర్ ఆదినారాయణ, ఐటిడిఏ విభాగం లోని వివిధ శాఖల సిబ్బంది కుమారి భావన, రాజేష్, భాస్కర్, భుజంగరావు, నరసమ్మ, సలీం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చీకటి కార్తీక్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా జక్కిడి శివచరణ్ రెడ్డి జన్మదిన వేడుకలు



**కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్ )** – భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని నియోజకవర్గ కేంద్రాలతో పాటు, పలు చోట్ల కేక్ కటింగ్, సామాజిక సేవా కార్యక్రమాలు చేశారు. జిల్లా కేంద్రం కొత్తగూడెం విద్యానగర్ లోని రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో పాల్గొన్న చీకటి కార్తీక్ యూత్ నాయకులు, చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చీకటి కార్తీక్ మాట్లాడుతు జక్కిడి ఛారిటబుల్ ట్రస్ట్ స్థాపన ద్వారా విద్య, ఆరోగ్య సంరక్షణ, సమాజ అభివృద్ధి అంటూ పలు సామాజిక సేవలు చేస్తు %చీూఖ×% లో తన ప్రయాణం మొదలుపెట్టి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఎదిగే క్రమంలో తన తండ్రి జక్కిడి ప్రభాకర్ రెడ్డి వారసుడిగా ఎంత ఎదిగిన ఒదిగి ఉండాలి, నమ్ముకున్న వారికి అండగా ఉండాలన్న సిద్ధాంతంతో నేడు తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నిలిచిన తీరు యువతకు ఆదర్శమన్నారు. రాబోయే రోజుల్లో



ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరాలని, జిల్లాలో పార్టీ పటిష్టత కోసం యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేస్తామన్నారు. ఈ వేడుకల్లో పాల సత్యనారాయణ రెడ్డి, గులాం మతిన్, కల్లూరి సంపత్, తాటి పవన్, జల్లారపు ఈశ్వర్, రామ్మూర్తి, వీణ రెడ్డి, శ్రీకాంత్, మాలోత్ శివ, ప్రణయ్, సాయి, జీడి సందీప్, సాగర్, మౌనిష్, టిల్లు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన డైరెక్టర్లను సత్కరించిన ఐ ఎన్ టి యూ సి నాయకులు



**కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ )**– సింగరేణి సంస్థ లో నూతనంగా డైరెక్టర్ ( ప్రాజెక్ట్ ప్లానింగ్) గా నియమితులైన కొప్పుల వెంకటేశ్వర్లు, డైరెక్టర్ (ఆపరేషన్స్ ) ఎల్ వి సూర్యనారాయణ లను ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాలతో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛలందించారు. ఐఎన్టీయూసీ నాయకులు సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజు, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ నాయకులు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ను ముందుకు తీసుకువెళ్లే బాధ్యత మీపై ఉందని అన్నారు . సింగరేణి సంస్థలో కొన్ని ఏరియాలలో మైన్స్ , ఓసిపిలు మూతపడుచున్నవని , కావున రాబోవు కాలంలో సింగరేణి సంస్థ ద్వారా కొత్త ప్రాజెక్ట్ మైన్స్ , ఓసిపిలను ప్రారంభించాలని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని దీనికి ఐఎన్టియుసి యూనియన్ ద్వారా సహాయ సహాకారాలు అందిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఆల్బర్ ట్,బి రాజేశ్వరరావు, ఎస్కే గౌస్, ట్రెజరర్ భీముడు, విప్లవ కుమార్, ఏం కొమరయ్య, చిలక రాజయ్య, ఎండి సత్తార్ పాష, ఈ మోహన్ రెడ్డి, కె. నటరాజ్, నాయకులు కలవాల శ్రీనివాస్, వై శంకర్ రావు, సాంబమూర్తి, డేవిడ్ రాజ్, భరత్, పోశం శ్రీనివాస్, గోవర్ధన్, ప్రశాంత్ నాయకులు కార్యకర్తలు మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





**సుజాతనగర్ సూర్య(మేజర్ న్యూస్)**– స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం అంటూ... అప్యాయతలు, అనురాగాలు మర్చిపోతున్న ఈ రోజుల్లో స్నేహానికి విలువ నిచ్చి 50 ఏళ్లకు తిరిగి పూర్వ విద్యార్థులు కలుసుకున్న మహెూన్నత ఘటన కొత్తగూడెం పట్టణంలోని హెూటల్ లేపాక్షి లో చోటు చేసుకుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని సుజాతనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1974- 1975 సంవత్సరానికి చెందిన పదో తరగతి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పూర్వ విద్యార్థులు పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. నాటి స్మృతులు నెమరేసుకున్నారు. ఒకరినొకరు పలుకరించుకుంటూ ఉద్వేగానికి లోనైనారు. తొలుత తాము చదువుకున్న సుజాతనగర్ పాఠశాల ఆవరణలో తిరుగుతూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. నాడు విద్య నేర్పిన గురువులు, తమతో చదివిన మరణించిన వారిని గుర్తు చేసుకుని, వారి పవిత్ర ఆత్మలకు శాంతి కలగాలని మౌనం పాటించారు, పూర్వ విద్యార్థులు కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పూర్వ విద్యార్థి నాయకులు కొదుమూరి శ్రీనివాస్, పీవీకే ఉపేందర్ మాట్లాడుతూ మొత్తం 41 మందివిద్యార్థులు ఉన్నారని, మరికొందరు అనివార్య కారణాల వల్ల రాలేకపోయారని తెలిపారు. తొలుత తమకు చదువు నేర్పిన ఉపాధ్యాయులు ప్రభాకర్ రావు, సీతారామమ్మ దంపతులను పూలమాలలు వేసి శాలువులతో సత్కరించారు. అలాగే రిటైర్ అయిన ఉపాధ్యాయులు ఈ కృష్ణమూర్తి, ఎం కేతిరెడ్డి, వి రామారావు, ప్రసాద్ రెడ్డి, వివి హనుమంతరావులను కూడా పూల మాలలు వేసి సత్కరించి గురుపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పూర్వ విద్యార్థులు కే సురేష్ కుమార్, ప్రసాద్, లక్ష్మణ్, ప్రభాకర్ రావు తదితరులు నిర్వహించారు.

# చిన్నారి కృతిక చికిత్సకోసం రూ.20వేల ఆర్థిక సాయం

**– హనుమాన్ జిమ్, బ్లడ్ ఫౌండేషన్ సేవల అభినందనీయం**

**– సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

**కొత్తగూడెం మున్సిపాలిటీ ,సూర్య (మేజర్ న్యూస్ )**– పట్టణంలోని రామవరం ఏరియా హనుమాన్ జిమ్, బ్లడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న నాలుగేళ్ళ చిన్నారి పాసికృతిక చికిత్స నిమిత్తం రూ. 20వేల నగదును ఆదివారం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా చేతులమీదుగా చిన్నారి తండ్రి, ఆటో డ్రైవర్ కళ్యాణ్ పసికి అందింపచేశారు. ఈ సందర్భంగా ఎస్ కె సాబీర్ పాషా మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు దాతలు ముందుకురావడం అభినందనీయమన్నారు. పూర్తిస్థాయి చికిత్సకోసం దాతలు ముందుకు రావాలని, ప్రభుత్వం స్పందించి చిన్నారి చికిత్సకోసం, మెరుగైన వైద్యంకోసం సహకరించాలని కోరారు. చిన్నారి పాసి కృతిక త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో హనుమాన్ జిమ్ బ్లడ్ ఫౌండేషన్ సభ్యులు దాసు, సుధాకర్, లడ్డు, రాజేష్, సురేష్, దిలీప్ సంపత్, గుత్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా హాస్టల్ డే వేడుకలు




**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

ఖమ్మం నగరం లోని సాంఘీక సంక్షేమ బాలి కల వసతి గృహం (ఎ) నందు బుధవారం హాస్టల్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. వసతి గృహ సంక్షేమ అధికారిని నెల్లూ రి విజయ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టి.జీ. ఓ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు,జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ...... ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలు ఉపయోగించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు హాస్టళ్ళ ద్వారా అనేక సదుపాయాలు ఇస్తుందన్నారు. పదవ తరగతి విద్యార్థులు శ్రద్ధగా చదివి పరీక్షలు లో మంచి ఫలితాలు సాధించాలన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకొని తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకరావాలని కోరారు. హాస్టల్ డే వేడుకను ఘనంగా నిర్వహించిన హాస్టల్ సిబ్బందిని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో టి.ఎన్.జీ. ఓ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, ఇన్చార్జి ఎస్ డబ్ల్యూ ఓ అబ్దుల్ రావుఫ్, హాస్టల్ వెల్ఫేర్ ఫోరమ్ జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు,ఉద్యోగ సంగం నాయకులు తాళ్లూరి శ్రీకాంత్, మన్మధరావు, సుధాకర్,వసతి గృహ సంక్షేమ అధికారిణి జి.వరలక్ష్మి , టీ.స్టాలిన్, మల్లరెడ్డి, వసతి గృహ సిబ్బంది, తల్లి దండ్రులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## 15వ బెటాలియన్ లో ఘనంగా శ్రీ దుద్దీల్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
ఆదివారం నాడు 15వ ప్రత్యేక పోలీసు పటాలము, బి.గంగారం, సత్తుపల్లి నందు శ్రీ దుద్దీల్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ ఎస్. శ్రీధర్ రాజా పాల్గొని దుద్దీల్ల శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అసిస్టెంట్ కమాండెంట్ ఎస్.శ్రీధర్ రాజా మాట్లాడుతూ శ్రీ దుద్దీల్ల శ్రీపాదరావు 1984 వ సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ నుండి తన రాజకీయ ప్రస్తానము ప్రారంబించి మూడుసార్లు ఎమ్మెల్యే గా ఎన్నికై స్పీకర్ భాద్యతలను నిర్వహించారని, స్పీకర్ పదవీకే వన్నె తెచ్చారని కొనియాడరు. అటువంటి మహనీయుని జయంతిని జరుపుకోవటం ఎంతగానో సంతోషాన్నిచ్చిందని వివరించారు. అటువంటి వారి ఆశయ సదనకై మనమందరము కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఆర్ఐ లు, ఆర్ఎస్ఐ లు పటాలపు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు.

## నవదుర్గామాత అమ్మవారికి వెండి కవచములు బహుకరణ



**బోనకల్, సూర్య మేజర్ న్యూస్):**
స్థానిక సాయినగర్ లోని నవ దుర్గాదేవి అమ్మవారికి ఆదివారం ఖమ్మం నగరానికి చెందిన వేములపల్లి జగదీశ్వర ప్రసాద్, జ్యోతిర్మయి దంపతులు రూ.50, 000 విలువ చేసే వెండి కవచములు బహుకరణగా అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ షిరిడి సాయిబాబా ట్రస్ట్ చైర్మన్ సూర్యదేవర మోహన్ రావు, ప్రధాన కార్యదర్శి చావా వెంకటేశ్వరావు, ట్రస్ట్ సభ్యులు చింతనిప్పు వెంకటేశ్వరావు, ఆలయ అర్చకులు ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి గ్రామంలో ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహా ప్రతిష్ట..

### -మాజీ స్పీకర్హాజరైన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్, ఎమెల్సీ మధుసూధనచారి లు

### -సమాజ రుగ్మతలను ఎండ గట్టిన సంఘుసంస్కర్త వీరబ్రహ్మేంద్రస్వామి..





**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి2)మండల కేంద్రంలోని సింగరేణి గ్రామంలో నూతనంగా నిర్మించిన పోతూలూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహా ప్రతిష్ట ఆదివారం ఘనంగా జరిగింది. ప్రముఖ వేదపండితులు దోనోజు పరిపూర్ణాచార్యులు ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు విగ్రహాలు, ధ్వజస్తంభానికి ప్రత్యేకు పూజలు నిర్వహించారు. ఆలయంలో విఘ్నేశ్వర, వాస్తు పూజ, అష్టదిక్పాలకులకు పూజలు చేసి బ్రహ్మమూర్తాన దేవతా విగ్రహాలను, ధ్వజస్తంభాన్ని భక్తులు హర్షాధ్వనుల మధ్య ప్రతిష్ట జరిపారు. అలయం ప్రాంగణంలో శ్రీ అంజనేయ స్వామి విగ్రహాన్ని ప్రముఖ వ్యాపారి దుగ్గినేని చంద్రశేఖర్ దంపతులు పూజలు నిర్వహించి అవిష్కరించారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ అధ్వర్యంలో అన్నప్రసాదాన్ని కార్యక్రమాన్ని నిర్వహించారు.

**హాజరైన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు**
కారేపల్లిలో జరిగిన పోతులూరి వీరబ్రహ్మంద్రస్వామి విగ్రహా ప్రతిష్టకు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, మాజీ శాసన సభ స్పీకర్ ఎమ్మెల్సీ మధుసూ దనాచారి లు వేరువేరుగా హాజరై అలయం, యాగశాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను ఆలయ కమిటీ ఘనంగా సన్మానించింది. ఈసందర్భ ంగా ఎమ్మెల్సీ మధుసూధనాచారి మాట్లాడుతూ అంటరా నితనం వంటి సామాజిక రుగ్మతలను ఎండగట్టిన సంస్కకర్త పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వా మి అని కొనియాడాకు. తన శిష్యులుగా కుల, మతాలకు అతీతంగా చేర్చుకోని మనుషులంత ఒకటే అని చాటిచెప్పారన్నారు. భౌగోళికంగా జరగబోయే సంఘనలు లెక్కలు కట్టి ముందే హెచ్చరించి కాలజ్ఞాని వీరబ్రహ్మేంద్ర స్వామి అని ఆయన అందరికి స్పూర్తి కర్త అని అన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తుమ్మోజు రామ మ్మూర్తి, వేములూరి కోటాచారి, అద్దంకి నాగేశ్వంరావు, పోలోజు నర్సయ్య, అబ్బనపురి వెంకటేశ్వర్లు, తాటికొ ండ వెంకటాచారి, అనంతారపు వెంకటాచారి, వెగ్గళం పుల్లాచారి, కాంగ్రెస్ నాయకులు తలారి చంద్రప్ర కాశ్, పగడాల మంజుల, ఇమ్మడి తిరుపతిరావు, బానోత్ దేవ్లానాయక్, అడ్డగోడ ఐలయ్య, మేదరి వీరప్రతాప్(టోనీ), పెద్దబోయిన ఉమాశంకర్, మల్లెల నాగేశ్వరరావు, పొలగాని శ్రీనివాస్, కడియాల సుధాకర్, ఇమ్మడి రమాదేవి, హేమలత తదితరులు పాల్గొన్నారు.

## 21వ రోజుకు చేరిన సింగరేణి కాలుష్య వ్యతిరేక ధర్నా

### - పనులను వదిలి ప్రాణాలు కాపాడుకునే పనిలో నిమగ్నమైన కాలనీవాసులు.



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
మండల పరిధిలోని కిష్టారం గ్రామం అంబేద్కర్ నగర్ కాలనీలోని ఎస్సీ,బిసి వాసులు సింగరేణి కాలుష్యం బారి నుండి తమను కాపాడి తమ ప్రాణాలకు రక్షణ కల్పించాలని నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష 21వ రోజుకు చేరింది. దీనిలో భాగంగా కాలనీవాసులు తమకు జీవనాధారమైన పనులను వదిలి కాలుష్యం బారినపడిన తమ ప్రాణాలను రక్షించుకునే విషయంలో నిమగ్నమయ్యారు. రోజురోజుకు సభా ప్రాంగణం ఉగ్రరూపం దాలుస్తుంది. మా ప్రాణాలకు ముప్పు కలుగుతుంది మహాప్రభు అని ముక్తకంఠంతో మొత్తుకున్న తమ గోడు సింగరేణి యాజమాన్యం పెడచెవిన పెడుతుందని కాలనీవాసులు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. అనుమతులు లేని "సైకో" బంకర్ ను తమ కాలనీ సమీపాన నిర్మించి కాలనీ ప్రజల ప్రాణాలు బలి తీస్తున్న సింగరేణి యాజమాన్యం వేడుక చూస్తుందని ఆరోపించారు. 20 రోజులుగా శాంతియుత ధర్నా చేస్తున్నప్పటికీ తమ సమస్యల పరిష్కారం పట్ల సింగరేణి యాజమాన్యం,ప్రభుత్వం అంటి ముట్టినట్టు వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.సింగరేణి మెడలు వంచేలా ధర్నాను ఉధృతం చేస్తామని తమ పిల్లల భవిష్యత్తును కాపాడుకోవడంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మారోజు శ్రీను, పాలకుర్తి నాగేశ్వరరావు, మారోజు నాగేశ్వరరావు, కడారి మదిన, పాలకుర్తి ప్రభుదాసు, పాలకుర్తి ప్రభాకర్, వాడపల్లి కోటేశ్వరరావు, కిష్టపాటి కోటిరెడ్డి, కొత్త సాంబయ్య, రాజినిచంద్రం, కొండా నాగరత్నం, వాడపల్లి నాగమణి, వాడపల్లి అరుణ, షేక్ జాన్ బి, రామాల నాగమణి, తాళ్ల కవలమ్మ, పాలకుర్తి ప్రవీణ్, బరగడ నరేంద్ర, తాళ్ల నాగేంద్ర, మారోజు మారీశ్వరరావు అధిక సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.

## మోటమర్రిలో మంత్రి 'తుమ్మల' పర్యటన



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
మండల పరిధిలోని మోటమర్రి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పంతంగి వెంకటేశ్వర్లు ఇంట్లో ఆదివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. కొద్దిసేపు ఆ పార్టీ నాయకులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాలి దుర్గారావు, జిల్లా రజక సంఘం నాయకులు తమ్మారపు బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## తప్పుడు డాక్యుమెంట్లు, డబుల్ రిజిస్ట్రేషన్లతో మోసం చేస్తున్న ముఠా పై కేసు నమోదు : ఇన్స్పెక్టర్ భానుప్రకాశ

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
భూములు లేకపోయినా తప్పుడు రిజిస్ట్రేషన్లు, డబుల్ రిజిస్ట్రేషన్ డాక్యుమె ంట్ల ద్వారా రుణాలు ఇప్పిస్తామంటూ అమాయకులను నమ్మించి మోసం చేస్తున్న ముఠా పై కేసు నమోదు చేసినట్లు ఖమ్మం ఖానాపురం హవేలీ ఇన్స్పెక్టర్ భానుప్రకాశ్ తెలిపారు. ఇటీవల నగరంలో భూమి క్రయవిక్ర యాలు తగ్గడంతో అక్రమార్జనకు అలవాటు పడిన మాయగాళ్లు ఖరీదైన భూములకు డాక్యుమెంట్లు సృష్టిస్తూ.. తప్పుడు రిజిస్టర్ డాక్యుమెంట్లకు రుణాలు ఇప్పిస్తూ... రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న మధుర నగర్ ప్రాంతానికి చెందిన షేక్.బడే సాహెబ్, చింతకాని మండలం పాతర్లపాడు కు చెందిన కొత్తపల్లి వేంకటేశ్వర్లు తిప్పర్తి అశోక్ కుమార్ (RI రెవెన్యూ )పై కేసు నమోదు చేసి వీరి వద్ద నుంచి మరిన్ని రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకునట్లు తెలిపారు. కొత్త రకం దందా వ్యవహారంలో మరింత లోతుగా విచారణ సాగుతుందని ఇన్స్పెక్టర్ తెలిపారు.

# ప్రత్యేక వైద్య శిబిరం విజయవంతం

## – వేసవిలో బిపి, షుగర్ వ్యాధిగ్రస్తులు జాగ్రత్తలు వహించాలి

## – ప్రముఖ జనరల్, షుగర్ వైద్యనిపుణులు టి పవన్ కుమార్



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
మండల కేంద్రంలో ప్రతి నెల మొదటి ఆదివారం బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో తూము ప్రకాశరావు జ్ఞాపకార్థం నిర్వహించే 54వ ప్రత్యేక వైద్య శిబిరం ప్రత్యేక క్యాంపు ఆదివారం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా ప్రముఖ జనరల్, షుగర్ వైద్య నిపుణులు టి పవన్ కుమార్ మాట్లాడుతూ.. బిపి, షుగర్ పేషంట్లు వేసవి కాలంలో సరైన జాగ్రత్తలు తీసుకుంటూ ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలన్నారు. రోజురోజుకి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందువల్ల ఒత్తిడి పెరుగుతుందని, దీంతో స్ట్రెస్ ఎక్కువ అవుతుందన్నారు. వేసవికాలంలో అత్యవసర పరిస్థితిలో తప్ప ఎక్కువ సమయం ఇంట్లో ఉంటే మంచిదని తెలిపారు. ఉప్పు కారం, మసాలా ఆహారాలను తగ్గించి, త్వరగా జీర్ణమయ్యే ద్రవ రూపంలో ఉండే ఆహారాలను మాత్రమే తీసుకోవాలని సూచించారు. దీంతో బిపి, షుగర్ లలో హెచ్చుతగ్గులను నియంత్రించుకోవచ్చని అన్నారు. వైద్య శిబిరం 100 మంది రోగులకు వైద్యసేవలందించగా, ట్రస్ట్ సభ్యులు తూము రోషన్ కుమార్, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావుల చేతుల మీదుగా రోగులకు మందులు పంపిణీ చేశారు. ఆర్ఎంపిడబ్ల్యూఏ టీఎస్ జిల్లా అధ్యక్షులు బొమ్మినేని కొండలరావు, ఆకెన పవన్, యంగల గిరి లు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏలూరి పూర్ణచంద్, ధారగాని కృష్ణమూర్తి, దుగ్గి భద్రయ్య, క్యాంపు సహాయకులు రేణుక, విజయ పాల్గొన్నారు.

# నాగరిక వికాస్ కేంద్రం ప్రారంభించిన తుమ్మల





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
జమాఅతె ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో హ్యూమన్ వెల్ఫేర్ ఫౌండేషన్ సౌజన్యంతో నిర్మించిన నాగరిక వికాస్ కేంద్రం ను ఆదివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ , మార్కెటింగ్ , చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న .జమాతే ఇస్లామి హింద్ రాష్ట్ర సలహా మండలి సభ్యులు సాధిక్ అహ్మద్ మాట్లాడుతూ పేద ప్రజలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడంతోపాటు ఈ కేంద్రం లో ఉచితంగా ఆన్లైన్ చేయడం జరుగుతుందని అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర మాట్లాడుతూ జమాఅతె ఇస్లామీ హింద్ ప్రారంభి చిన నాగరికత వికాస కేంద్రం చాలా గొప్ప కార్య క్రమం , దీనివల్ల చాలామంది పేద ప్రజలకు , విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అంతే గాక జమాఅతె ఇస్లామీ హింద్ చేపట్టే అనేగా సంక్షేమ కార్యక్రమాలను తమ ప్రభుత్వం తరఫున ఎల్లప్పుడూ సహాయ , సహకా రాలు ఉంటాయని తెలి పా రు. ఈ కార్యక్రమంలో జమాతే ఇస్లామి హింద్ రాష్ట్ర మాజీ కార్యదర్శి ముహమ్మద్ ఇల్యాస్, జిల్లా అధ్యక్షులు జైనుల్ పాషా, జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ సమి, ఖిల్లా, ఇంద్రనగర్, ఇస్లాంపేట అధ్యక్షులు అబ్దుల్ మలిక్, నిజాముద్దీన్, అబ్దుస్ సుబూర్, సభ్యులు ఖలీల్ అహ్మద్ ఖాన్,అబ్దుల్ ముజీబ్.అబ్దుల్ రాఫె, షేక్ ఇలియాస్, అబ్దుల్ రజాక్, గౌస్, ఫయాజ్, షేక్ మలిక్ ,రఫీ, నాసర్, గఫ్ఫార్, యమ్. పి.జె జిల్లా అధ్యక్షులు షక్ ఖాసిం కార్యకర్తలు, పాల్గున్నారు.

# రెజొనెన్స్ శ్రీనగర్‌లో ఘనంగా 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుక

## –ముఖ్య అతిథిగా హాజరైన ఖమ్మం జిల్లా అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ బి.శ్రీనివాసులు







**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
స్థానిక శ్రీనగర్ కాలనీలోని రెజొనెన్స్ స్కూల్ 10 వ తరగతి విద్యార్థుల "వీడ్కోలు వేడుక" పిల్లల నృత్యాలు, ఆటపాటలు, కేరింతలతో గురువుల ఆశీస్సుల నడుమ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా బి.శ్రీనివాసులు, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ , రెజొనెన్స్ స్కూల్ డైరెక్టర్స్ కొండా శ్రీధర్ రావు కొండా కృష్ణవేణి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకను ప్రారంభించారు. ఈ వేడుకలో బి.శ్రీని వాసులు, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ , మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో అనుకున్న లక్ష్యాలను సాధించాలని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిల్లలలో స్ఫూర్తిని కలిగించే సందేశాన్ని ఇచ్చారు. విద్యార్థుల పట్ల అంకిత భావంతో క్రమశిక్షణ కలిగిన విద్యార్థులను భావి సమాజాన్ని నిర్మిస్తూ ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను, క్రమశిక్షణ, సాంకేతికత, సృజనాత్మకత, పఠనాసక్తి, శారీరక, మానసిక నైపుణ్యాల విషయంలో రాజీ పడకుండా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న రెజొనెన్స్ మేనేజ్‌మెంట్‌ను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను అని తెలియజేశారు. ఈ వేడుకకు రావడం ఎంతో ఆనందంగా ఉందని అంటూ 10వ తరగతి విద్యార్థులు మంచి ఫలితాలతో అత్యధిక మార్కు లతో రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంకులు సాధించాలంటూ ఆశీర్వదించారు. స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులకు "వీడ్కోలు"ను అందిస్తున్న 9వ తరగతి విద్యార్థులను అభినందిస్తూ 10వ తరగతి విద్యార్థులు చక్కటి ప్రణాళికతో చదవాలంటూ చక్కగా పరీక్షలకు సిద్ధం చేసిన ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. విద్యార్థులు నిబద్ధత, క్రమశిక్షణ, అవగాహన, చిత్తశుద్ధి సృజనాత్మకత వంటి నైపుణ్యాలను కలిగి ఉపాధ్యాయులు చెప్పే విషయాలను పరిశీలిస్తూ, తార్కిక ఆలోచనలతో జ్ఞానాన్ని పొందుతూ మంచి మార్కులతో అందరూ 10వ తరగతిలో మంచి మార్కులను సాధించాలని కోరుకుంటూ విద్యార్థులను ఆశీర్వదించి అందరికి శుభాకాంక్షలు తెలిపారు. రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థుల వేడుకలో "కరణంగారి వీధి" సినిమా బృందంలోని హీరో కిట్టు దర్శకనిర్మాతలు పాల్గొని విద్యార్థులకు, సమాజానికి ఉపయోగపడే సినిమాలు తీస్తున్నామని తెలియజేసి విద్యార్థులను అలరించి ఉత్సాహపరచి విద్యార్థుల ఆటపాటలను అభినం దిచారు. స్కూల్ డైరెక్టర్ కొండా కృష్ణవేణి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పట్టుదలతో అనుకున్న లక్ష్యాన్ని చేరాలంటే తనలోని చెడు అలవాట్లకు వీడ్కోలు చెప్పాలని, తల్లిదండ్రుల మాటలను గౌరవించాలని చెప్పారు. 10వ తరగతి విద్యార్థులు మంచి మార్కులు సాధించాలని వారిని ఆశీర్వదించారు. ఈ వేడుకలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు భోదనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొని విజయవంతం చేసారు.

# మద్యం మత్తులో లారీ డ్రైవింగ్

## –లారీ క్లీనర్ డైల్ 100 కి ఫిర్యాదు

## –డ్రైవర్ని అదుపులోకి తీసుకున్న వియ్యం బంజర పోలీసులు.

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**
మద్యం మత్తుల్లో లారిని నడుపుతున్న డ్రైవర్ ను సంబంధిత లారీ క్లినర్ ముదిగొండ కు చెందిన హరికృష్ణ డైల్ 100కు చేసిన ఫిర్యాదుతో లారిని ఆపి వివిఎం బంజర్ పోలీసులు విచారణ చేపట్టారు. వివరాలు ఇలా వున్నాయి. ఏపి జగ్గయ్య పేట సమీపంలోని చిల్లకల్లు నుండి సిమెంటు లోడుతో రాజమండ్రి వెళుతున్న లారీ డ్రైవర్ అనంతగిరికి చెందిన జీవన్ కుమార్ శుక్రవారం సాయంత్రం వైరా సమీపంలో స్నేహితులైన మరో లారీ డ్రైవర్ తో కలిసి పూటుగా మద్యం సేవించాడు. మద్యం మత్తులో లారీ డ్రైవర్ లారీని ప్రమాదకర స్థితిలో డ్రైవింగ్ చేస్తుండగా తోటి డ్రైవర్లు సంబంధిత లారీ ఓనర్ కోదాడకు చెందిన సైదాచారికి డ్రైవర్ తాగి ప్రమాదకరంగా డ్రైవింగ్ చేస్తున్నాడని సమాచారం ఇచ్చారు. కల్లూరులో మరోసారి మద్యం సేవించి ప్రమాదకరంగా లారీ నడుపడంతో సంబంధిత లారీ క్లీనర్ పెనుబల్లి మండలం టేకులపల్లి వద్ద బలవంతంగా లారీ దిగి విషయాన్ని డైల్ 100 ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో అప్రమత్తమైన వియం బంజర పోలీసులు పోలీస్ స్టేషన్ ఎదుట ఆ లారీని ఆపి ప్రయత్నం చేశారు. డ్రైవర్ లారీని ఆపకుండా వెళుతుండడంతో పోలీసులు వెంబడించి వివిఎం బంజర్ సెంటర్ సమీపంలో లారీని ఆపి డ్రైవర్ని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు. అక్కడ డ్రైవర్ కు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ చేయగా 310 పాయింట్లు గుర్తించారు. దీంతో ఆ డ్రైవర్ వివరాల కోసం డ్రైవింగ్ లైసెన్స్, ఆధార కార్డును పరిశీలించగా రెండింటిలో వేర్వేరు పేర్లను గుర్తించారు. సంబంధిత డ్రైవర్ ఆందోళనతో పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కి పైనుంచి కిందకు దూకాడు. అప్రమత్తమైన పోలీసులు డ్రైవర్ జీవన్ కుమార్ ని పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. పోలీసులు అప్రమత్తమై లారీని లారీ డ్రైవర్ ని అదుపులోకి తీసుకోవడంతో పెను ప్రమాదం తప్పినట్లు అయింది.

# ప్రజల సమస్యలను గాలికి వదిలేసిన రేవంత్

## –రేవంత్ రెడ్డితో కుమ్మక్కైన కేటీఆర్

## –తెలుగు దేశం లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

## –మల్లెంపాటి అప్పారావు




**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**
మార్చి 2 ఖమ్మం నగరం నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డితో కుమ్మక్కైన కేటీఆర్ ప్రజా సమస్యల గురించి మాట్లాడకుండా రోజుకొరకంగా పిచ్చి ఎక్కినట్టు మాట్లాడుతున్నాడు రేవంత్ రెడ్డి గతంలో చంద్రబాబుకి బ్యాగులు మోసిందు అనటాన్ని తెలుగు దేశం పార్టీ తరపున ఖండిస్తున్నాం కాళేశ్వరంలో మిషన్ భగీరథ లో నీళ్ళు పారించడం కాకుండా డబ్బుల బ్యాగులు మోయించుకుంది మీరు ఇవి చాలక ఢిల్లి నుండి మీరు మీ చెల్లి లిక్కర్ మాటున డబ్బులు మోసుకొచ్చింది నిజం కాదా మీకు ఆ అవకాశం ఇచ్చినందుకు ఢిల్లిలో కేజ్రీవాల్ ఓడిపోలేదా? అసలు మీరు ఇంతగా తిడుతుంటే రేవంత్ రెడ్డి ఎందుకు మిమ్ములను అరెస్ట్ చేయడం లేదు? మిమ్ములను నోరు మూయిస్తే ప్రజా సమస్యలను పక్కదారి పట్టేవిధముగా మీ బిఆర్ఎస్ లాగా ఎవరు లేరనే కదా? ఇప్పటికైనా మీ డ్రామాలు కట్టిపెట్టాలని తెలుగు దేశం పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం

# షెడ్యూల్ కార్మికులకు కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వాలని సీఐటీయూ డిమాండ్

**ఇల్లందు టౌన్ ,సూర్య మేజర్ న్యూస్**

73 రకాల షెడ్యూల్ కార్మికుల కు కనీస వేతన డ్రాఫ్టును రాష్ట్ర ప్రభుత్వం సవరణ చేసి 26వేలు అమలు చేయాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో షెడ్యూలు కార్మికుల సర్వేలు రాష్ట్ర వ్యాపితంగా చేస్తున్నట్లు అందులో భాగంగా ఇల్లందు బిల్డింగు వర్కర్స్, సోలార్ పవర్ ప్లాంట్ కాంట్రాక్టర్ కార్మికుల లో ఆదివారం సర్వేలు చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి, మండల కన్వీనర్ తాళ్లూరి కృష్ణ లు పాల్గొని మాట్లాడుతూ1957లో 15వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ డా ,, అక్ర్టాయిడ్ ఫార్ములా ప్రకారం కనీస వేతనాల నిర్ణయానికి ప్రాతిపదికగా ఉండాలని ప్రభుత్వం,యాజమాన్యాలు, కార్మిక సంఘాలు ఆమోదించయని సుప్రీం కోర్టు కూడ కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని సూచించినా గానీ ప్రభుత్వాలు,యాజమాన్యాలు పట్టించుకోకుండా కార్మికుల శ్రమ దోపిడి చేస్తున్నాయని వారు అన్నారు. ప్రజా పాలన అందిస్తామని కార్మికులకు మెరుగైన వేతనాలు పెంపు దల చేస్తామని హామీలిచ్చి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికైనా కనీస వేతన సవరణ చేసి జీ ఓ విడుదల చేయాలని కోరారు. లేని చో ఈ సమస్య పై పోరాటాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమాలలో కామ నాగరాజు, మహమూద్, సత్యనారాయణ కోరి, కామ కోటేశ్వరరావు,భద్రు, ప్రేమ్ చంద్,రాజు,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో శ్రీ భక్త రామదాసు జయంతి వేడుకలు...

## –చైర్పర్సన్ ను ఘనంగా సన్మానించిన హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మారగాని శ్రీనివాసరావు..

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)...**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాదులోని ఎల్బి ఇండోర్ స్టేడియంలో భద్రాచలం శ్రీ భక్త రామదాసు 392 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సంగీత నాటక అకాడమీ చైర్మన్ అలేఖ్య పుంజాల పర్యవేక్షణలో పలువురు సంగీత కళాకారులు భక్త రామదాసు కీర్తనలు, నవరత్న కీర్తనల గోష్టి నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమ నిర్వాహకురాలు రాష్ట్ర సంగీత నాటక అకాడమీ చైర్మన్ అలేఖ్య పుంజాలను శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి ఆలయ పునర్నిర్మాణ ధర్మకర్త, హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మారగాని శ్రీనివాసరావు భద్రాచలం శ్రీ సీతారామ చంద్ర స్వామి మెమెంటో అందజేసి, పట్టు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహిత్య అకాడమీ సెక్రటరీ రాధా చారి, ప్రముఖ కర్ణాటక సంగీత విద్వాంసురాలు డాక్టర్ రమాప్రభ, పాల్గొన్నారు.



# వివిధ కార్యక్రమాల్లో మంత్రి తుమ్మల













**సూర్య ప్రతినిధి ఖమ్మం**

వైరా రోడ్డు బాబురావు పెట్రోల్ బంక్ ఎదురుగా బి టి ఎస్ ట్రెయిన్ రెస్టారెంట్ ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం ప్రారంభించారు. ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ నాయకులు సాధు రమేష్ రెడ్డి, మిక్కిలినేని నరేందర్ తదితరులు పాల్గొన్నారు అజీజ్ గల్లి లో నాగ్రిక్ వికాస్ కేంద్రం రెహానుమా సెంటర్ (ప్రభుత్వ పథకాల మార్గదర్శక కేంద్రాన్ని) ప్రారంభించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వర్ణ భారతి కమ్మ వారి కళ్యాణ మండపం లో కమ్మ మహాజన సంఘం నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.

# మండలంలో పలు కార్యక్రమాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు..

**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )**





మండలంలో ఆదివారం జరిగిన పలు కార్యక్రమాలలో అశ్వరావుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరావు పాల్గొన్నారు ఈ సందర్భంగా మండల పరిధిలోని మల్కారం గ్రామంలో టిఆర్ఎస్ నాయకుడు రావూరి వీరయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా ఆయన నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు ఈ క్రమంలోనే మండల కేంద్రంలో గీ తాంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ వేడిది వెంకటరత్నం కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు తో పాటు టిఆర్ఎస్ మండల నాయకులు దారా యుగంధర్, పామాయిల్ రైతు సంఘం నాయకుడు అంకత ఉమామహేశ్వరరావు, గాజుబోయిన ఏసుబాబు, మైనార్టీ నాయకుల అబ్దుల్ జిన్నా, యార్లగడ్డ శ్రీనివాసరావు, పిట్టల లాలు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**





ప్రజా సేవకు అంకితమైన స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు సమాజానికి ఆదర్శప్రాయుడని అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్, అడిషన్ డీసీపీ లా&ఆర్డర్ ప్రసాద్ రావు అన్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ హెడ్ క్వార్టర్స్ గ్రౌండ్స్ లో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీలు మాట్లాడుతూ ..ఒక సామాన్య కుటుంబం నుండి ఎదిగి రాజకీయ నాయకుడై పదివికే వన్నె తెచ్చిన, ప్రజల కష్ట, సుఖాలు తెలిసిన మహా మేధావి అని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చెదరని ముద్ర వేసుకున్నారని అన్నారు.సమాజ సేవలో భాగంగా నక్సల్స్ ప్రభావిత మారుమూల ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి సారించి ముందుకు కదిలిన శ్రీపాదరావును 1999 ఏప్రిల్ 13న మహదేవపూర్ మండలం అన్నారం సమీపంలో అప్పటి పీపుల్స్ వార్ నక్సలైట్లు ఆయనను హత్య చేయడం విషాదకరమైన ఘటన అని అన్నారు. కార్యక్రమంలో అడిషన్ డీసీపీ ఏఆర్ కుమారస్వామి, ఆర్ ఐలు అప్పలనాయుడు, శ్రీశైలం, సురేష్ పాల్గొన్నారు.

# నగరపాలక కబుర్లు

**సూర్యా ప్రతినిధి ఖమ్మం**





ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో 10 వ డివిజన్ లో చెట్టు నరికినందుకు సంబంధించి, సదరు ఇంటి యజమానిపై ఆదివారం రూ. 5000 జరిమానా విధించారు చేశారు. పర్యావరణ పరిరక్షణ లో భాగంగా చెట్లను నరకడం వంటి చర్యలు పర్యావరణానికి నష్టం కలిగించే కారణంగా, చెట్లు నరికిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ హార్టికల్చర్ ఆఫీసర్ హెచ్చరించారు. ఇప్పటినుంచి నెల రోజులు మున్సిపల్ కార్యాలయం నందు, మొత్తం 60 డివిజన్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి ఇంటి పన్ను పంపు వసూలు చేయనున్నారు.

# వన్యప్రాణులతో ఐకమత్యం

**–"వన్యప్రాణులు వాటి ఆవాసాలు మాట్లాడలేవు కాబట్టి మనమే మాట్లాడాలి రక్షించాలి".**

**– థియోడర్ రూజ్ వెల్ట్**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

ప్రకృతి ప్రసాదించిన వన్య ప్రాణులు మొక్కల పరిరక్షణ కొరకు ప్రతి సంవత్సరం మార్చి 3న ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం జరుపుకోవాలని ఐక్యరాజ్యసమితి ప్రకటించింది. వన్యప్రాణుల సంరక్షణ అనేది అంతరించిపోతున్న జంతుజాతులను రక్షించడం,వాటి సహజ ఆవాసా లను కాపాడటం మరియు స్థిరమైన పద్ధతులను ప్రోత్సహించడం, భూమిపై జీవ వైవిధ్యాన్ని రక్షించడం లక్ష్యంగా పెట్టుకోవాలి. ఆహారం, ఇంధనం,దుస్తులు వంటి అవసరాలు తీర్చుకోవడానికి ప్రజలు వన్యప్రాణులు , జీవవైవిధ్య ఆధారిత వనరులపై ఆధారపడతారు. ప్రకృతి అందాలైనటువంటి వృక్ష, జంతు జాలాన్ని భవిష్యత్ తరాలకు ఉనికిలో ఉండేలా చూసుకోవడానికి ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్న ముఖ్యమైన పరిరక్షణ దినం. ఐక్యరాజ్యసమితి 2025 ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవాన్ని – "వన్యప్రాణుల సంరక్షణ ఆర్థికం: ప్రజలు మరియు గ్రహంలో పెట్టుబడి పెట్టడం" అనే థీమ్ గా నిర్ణయించింది. వన్యప్రాణుల సంరక్షణకు స్థిరంగా ఆర్థిక సహాయం చేయడానికి ప్రజలు మరియు భూగోళం మధ్య ఉజ్వల భవిష్యత్ నిర్మాణానికి మనం తోడ్పడాలి. ఎత్తైన గడ్డి మైదానాల నుండి పగడపు దిబ్బల వరకు అడవి జంతువులు,మొక్కలు భూమిపై సంక్లిష్ట జీవజాలంలో అంతర్లీనంగా ఇమిడి ఉన్నాయి . ఇవి జీవ వైవిధ్యాన్ని నిలబెడుతూ పర్యావరణ వ్యవస్థలను కాపాడతాయి. మానవ జీవన ఉపాధికి అవసరమైన వనరులుగా సేవలు అందిస్తాయి. పర్యావరణ వ్యవస్థలు అనేవి సంక్లిష్టమైన నెట్వర్క్లు. ఇక్కడ ప్రతి జాతి నిర్దిష్ట పాత్ర పోషిస్తుంది.ఒక జాతిని కోల్పోవడం వలన ఆహార గొలుసుకు అంతరాయం ఏర్పడి పోషక చక్రాలను సమూలంగా మార్చివేసి పర్యావరణ వ్యవస్థలను అస్థిర పరుస్తుంది. వన్యప్రాణులను సంరక్షించడం ద్వారా మాత్రమే పర్యావరణ వ్యవస్థల సమగ్రతను కాపాడగలుగుతాము. ఐక్యరాజ్యసమితి లెక్కల ప్రకారం ఒక మిలియన్ పైగా జీవ జాతులు అంతరించిపోయే ప్రమాదం ఉంది. ఇటువంటి తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నందున వన్యప్రాణుల సంరక్షణకు ఆర్థిక సహాయం చాలా అవసరం. జీవవైవిధ్య నష్టం ఆర్థిక వ్యవస్థకు తీవ్రమైన ముప్పుగా మారబోతుంది. ప్రభుత్వాలు జీవవైవిధ్య లక్ష్యాలను అందుకోవడానికి ప్రస్తుత ఆర్థిక వనరుల కేటాయింపు సరిపోదు కావున దీర్ఘకాలిక ఆర్థిక సహాయతను పెంచాలని యుఎన్ సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రస్ పిలుపునిచ్చారు. జీవవైవిధ్య నష్టాన్ని ఆపడానికి డెట్ ఫర్ నేచర్స్ స్వాప్స్, వైల్డ్ లైఫ్ కన్జర్వేషన్ బాండ్స్ వంటి వినూత్న విధానాల ద్వారా వన్యప్రాణుల రక్షణ కోసం ప్రైవేటు పెట్టుబడులను ఆకర్షించాలి. వన్యప్రాణుల క్రెడిట్ల వంటి పర్యావరణ వ్యవస్థ సేవలకు చెల్లింపుల ద్వారా భూ యజమానులకు, వన్యప్రాణ వనరులను నిర్వహించే సంఘాలకు ఆదాయాన్ని సృష్టిస్తాయి. ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం ప్రజలను సహజ ప్రపంచంతో అనుసంధానించి వాటి కార్యాచరణలో భాగస్వాములను చేయాలని ప్రోత్సహిస్తుంది.ప్రతి జీవజాతి ఆరోగ్యకరమైన జీవగోళాన్ని నిర్వహించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఏనుగుల నుండి,మన పంటలను శ్రమతో పలధీకరణం చేసే చిన్న తేనెటీగల వరకు మన పర్యావరణ వ్యవస్థల సున్నితమైన సమతుల్యతను కాపాడుకోవడంలో ప్రతి జంతువు చాలా అవసరం. పంట దిగుబడిని ప్రభావితం చేసే పరాగసంపర్కాల నష్టం, లేదా ఆహార భద్రతను ప్రభావితం చేసే చేపల జనాభా తగ్గడం పర్యావరణానికి హానికరం. వన్యప్రాణుల సంరక్షణ అనేది జాతులను రక్షించడం మాత్రమే కాదు, మానవాళి భవిష్యత్తును నిర్ధారించడం కూడా. వాతావరణ మార్పులను ఎదుర్కొనేందుకు పర్యావరణ వ్యవస్థల స్థితిస్థాపకతకు వన్యప్రాణులు దోహదం చేస్తాయి. చిత్తడి నేలలు వరద నియంత్రణను ప్రభావితం చేస్తాయి. అడవులు నేల కోత నుండి రక్షిస్తాయి. వన్యప్రాణులకు నిలయంగా ఉన్న అడవులు, చిత్తడి నేలలు,మరియు మహాసముద్రాలు కార్బన్ సింకులుగా పనిచేసి వాతావరణం నుండి కార్బన్డయాక్సైడ్ ను గ్రహించి వాతావరణ మార్పులను తగ్గించడంలో సహాయపడతాయి. పర్యావరణ వ్యవస్థలు చెట్లు, మొక్కలు మరియు నేలలో కార్బన్ ను నిల్వచేస్తాయి. వన్యప్రాణులు తెగుళ్లను నియంత్రించడం, మొక్కల జనాభాను నియంత్రించడం, మరియు ఆహార చక్రాల స్థిరత్వాన్ని నిర్ధారించడం ద్వారా పర్యావరణ వ్యవస్థల సమతుల్యతను కాపాడుతాయి. నేడు దాదాపు 40 శాతం ఆధునిక మందులు మొక్కల నుండే లభిస్తున్నాయి. సమాజాలు మరియు వన్యప్రాణులు శాంతియుతంగా సహజీవనం చేయడానికి అనువైన పరిస్థితులను సృష్టించుకోవాలి. వన్యప్రాణుల పరిరక్షణ కోసం కఠినమైన చట్టాలతో అటవీ పరిరక్షణ,చిత్తడి నేలల పునరుద్ధరణ, క్షీణించిన ఆవాసాలకు మరమ్మతులు చేయడం,స్థిరమైన




భూ వినియోగ పద్ధతుల్లో హానికర రసాయనాల వాడకాలను, పురుగుమందులు తగ్గించి వన్యప్రాణుల జనాభా పై,పర్యావరణం పై ఒత్తిడిని తగ్గించాలి. తోటలు, సామాజిక అటవీ వనాలు పెంచడం వలన వృక్ష సంపద పెరిగి పర్యావరణ వ్యవస్థల పునరుద్ధరణ జరుగుతుంది. సమర్థవంతమైన పర్యవేక్షణ,వన్యప్రాణి జనాభా పరిమాణం, ఆరోగ్యం, మనుగడపై వాటి స్థితి సూచికలలో మార్పులను పెంపొందించాలి. వన్యప్రాణులకు ఆవాస ప్రాంతాలను సృష్టించి, అనుకూల ఆవాసాలుగా ఏర్పాటు ఏర్పాటు చేసి జీవవైవిధ్యాన్ని ప్రోత్సహించాలి. కర్బన ఉద్గారాలను తగ్గించడం ద్వారా వాతావరణ కాలుష్యంలో కార్బన్ పాదముద్ర తగ్గి,ఆవాసాలపై ఒత్తిడి తగ్గి వన్యప్రాణుల మనుగడకు అనువైన వాతావరణం ఏర్పడుతుంది. వన్యప్రాణుల అక్రమ వాణిజ్య వ్యాపారాన్ని సమూలంగా నిరోధించాలి. స్థానిక జంతుప్రదర్శనశాలలు,బొటానికల్ గార్డెన్స్, నేషనల్ పార్కులు సందర్శించడం ద్వారా వన్యప్రాణుల పట్ల మనకు ప్రేమ,అభిమానం తో పాటు ఒక అవగాహన ఏర్పడుతుంది. పాఠశాల స్థాయి నుండి కళాశాల స్థాయి వరకు సదస్సులు, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు, శిబిరాలు మొదలగు ప్రచార కార్యక్రమాల ద్వారా వన్యప్రాణుల ప్రాముఖ్యతను తెలియజేయవచ్చు. వన్యప్రాణులను కోల్పోవడం అంటే మన జీవితాలను మెరుగుపరుచుకునే అవకాశాలను కోల్పోవడమే. భూమిపై ఉన్న అన్ని జీవుల వైవిధ్యాన్ని రక్షించడం మన గురుతర బాధ్యత. ప్రతి జీవికి భూమిపై తనదైన సొంత జీవించే హక్కు ఉంటుంది.కరుణ, గౌరవం సూత్రాలను సమర్థిస్తూ, భవిష్యత్తు తరాల కోసం ఆరోగ్యకర భూమి పై జీవితాన్ని గడపడమే అత్యావశ్యకతగా వన్యప్రాణుల సంరక్షణ మన నైతికబాధ్యత గా తీసుకోవాలి.

# శాస్త్రీయ ఆలోచనలు పెరగాలి

**– పదేళ్లుగా మూఢనమ్మకాలు పెరిగాయి**


**– వీటికి వ్యతిరేకంగా కార్యకర్తలు పని చేయాలి**

**– జెవివి ఆవిర్భావ దినోత్సవ సదస్సులో కెఎల్ కాంతారావు**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

సమాజంలో శాస్త్రీయ ఆలోచనలు పెరిగేందుకు జెవివి కార్యకర్తలు కృషి చేయాలని జనవిజ్ఞాన వేదిక మాజీ రాష్ట్ర అధ్యక్షులు కెఎల్ కాంతారావు పేర్కొన్నారు. ప్రపంచీకరణ దుష్ఫలితాల వల్ల మనిషిలో అభద్రతా భావంపెరిగిందని, దీంతో మూఢనమ్మకాల వైపు పయనిస్తున్నారని అనాన్నరు. అందుకేమూఢనమ్మకాల నిర్మూలనకు పని చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.జనవిజ్ఞాన వేదిక అవతరణ దినోత్సవం సందర్భంగా ఆదివారం ఖమ్మంలోనిజెడ్పీ మీటింగ్ హాల్‌లో సదస్సు జరిగింది. జిల్లా అధ్యక్షులు వి.మోహన్ అధ్యక్షతన జరిగిన సదస్సులో కెఎల్ కాంతారావు మాట్లాడుతూ, పదేళ్లుగా మతోన్మాదశక్తులు మూఢనమ్మకాలను పెంచుతున్నాయన్నారు. సాక్షాత్తూ పాలకులే వీటినిపెంచే పనిలో ఉండడం విచారకరమన్నారు. చెప్పింది రుజువు చేసేది సైన్స్ మాత్రమేనన్నారు. మనిషి మనుగడకు, అభివృద్ధికి సైన్స్ దోహదం చేస్తుందన్నారు.ప్రశ్నించే తత్వాన్ని సైన్స్ నేర్పు తుందన్నారు. అందుకే అందరూ శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలన్నారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు జెవివి చేస్తున్నకృషి అభినందనీయమన్నారు. రానున్న రోజుల్లో జెవివి పాత్ర పెరిగిందని, కొత్తకార్యకర్తలను తయారు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జెవివి రాష్ట్ర ఉపాధ్యక్షులు అలవాల నాగేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో జనవిజ్ఞానవేదికచేపట్టిన కార్యక్రమాలను వివరించారు. 1990లో అకడమిక్ కమిటీ ఏర్పడినతర్వాత నిర్వహించిన స్తంభాద్రి బాలమేళా కార్యక్రమం అందరినీ ఆలోచింపచేసిందన్నారు. 1994లో ఢిల్లీలో జరిగిన నేషనల్ బాల మేళాలో జిల్లా నుండిముగ్గురు పాల్గొన్నారని, ఇదొక చారిత్రక కార్యక్రమమని అన్నారు. మన బడికార్యక్రమం ద్వారా బడికి వెళ్లని వారు, బడిని మానేసిన వారికి రాత్రి పూటబడులు నిర్వహించి 400 మంది విద్యార్థులను ఏడో తరగతి కామన్ పరీక్షలురాసేలా చేశామన్నారు. సంచారక్ ప్రయోగశాల కార్యక్రమాన్ని ఖమ్మం జిల్లాలో నాలుగున్నరేళ్లుగా నిర్వహించామన్నారు. జూలూరుపాడు మండలంలో సంచారగ్రంథాలయాన్ని రెండేళ్ల పాటు నిర్వహించామన్నారు. ఇంకా అక్షరాస్యతా ఉద్యమం సారా వ్యతిరేక ఉద్యమంలో జెవివి చురుకుగా పాల్గొందన్నారు. జెవివికార్యక్రమాలు తెలుసుకున్న నాటి గవర్నర్ కృష్ణకాంత్ ఖమ్మం వచ్చినప్పుడునాయకులను పిలిపించుకుని మాట్లాడారని, ఇదెంతో గౌరవాన్ని తెచ్చిందనిఅన్నారు. 73, 74 రాజ్యాంగ సవరణలపై స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు శిక్షణ ఇచ్చావ న్నారు. దాశరథి జయంతోత్సవాలను ఘనంగా నిర్వహించామని,ఈ సందర్భంగా కవి సమ్మేళనం ఏర్పాటుచేసి వచ్చిన కవితలతో సంకలనంతీసేశామన్నారు. ఆడపిల్లను పుట్టనిద్దాం, ఎదగనిద్దాం, చదవనిద్దా అనే నినాదంతో అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. జీవపరిణామ సిద్ధాంతం పై సెమినార్లు ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థుల కోసం చెకుముకి పత్రికనునిర్వహిస్తున్నామని, ప్రతి ఏటా బాలల్లో దాగి ఉన్న సృజనాత్మకతనువెలికితీసేందుకు చెకుముకి సంబరాలు నిర్వహిస్తున్నామని అన్నారు. జెవివిపూర్వపు రాష్ట్ర అధ్యక్షులు కట్టా సత్యప్రసాద్



మాట్లాడుతూ శాస్త్రీయ దృక్పథం పెరిగేందుకు విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. తొలుత జెవివిమొదటి కన్వీనర్ వాసిరెడ్డి మల్లిఖార్జునరావు జెండావిష్కరణ గావించారు. అనంతరం ప్రారంభమైన సభ వంజాకు లక్ష్మీనారాయణ సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. సభలో జెవివి నాయకులు ప్రతాప్, పొత్తూరి సీతారామారావు,దేవేంద్ర, మధు తదితరులు తమ అనుభవాలను పంచుకున్నారు. ఇంకా ఈసభలో జిల్లా గౌరవాధ్యక్షులు మల్లెంపాటి వీరభద్రరావు, మచ్చా సూర్యనారాయ్నణ, వంజాకు లక్ష్మీనారాయణ, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ టి.శివన్నారాయణ,సమత కన్వీనర్ కె.రాములమ్మ, జెవివి ప్రారంభ సభ్యులు ఝాన్సీ కుమారి, జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రామారావు తదితరులు పాల్గొన్నారు.

## హకీమ్ ఆధ్వర్యంలో రోజా టైం టేబుల్ పాకెట్ క్యాలెండరు ల ను పంపిణీ



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
కాంగ్రెస్ పార్టీ అనుబంధ కార్మిక సంఘం ఐ ఎన్ టి యు సి జిల్లా నాయకులు ఎం ఏ . హకీమ్ ఆధ్వర్యంలో ఆదివారం రోజా (ఉపవాసాలు) టైం టేబుల్ ముద్రించిన ప్యాకెట్ క్యాలెండర్లను రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించిన అనంతరం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వివిధ మసీదులలో పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా పంచాయితీ పరిషత్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ఎంఏ. సమద్ , కలీం తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ ఆర్ఎంపీ వైద్యుడు

### - చికిత్స పొందుతూ మృతి

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
కలుపు మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డ వ్యక్తి చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పెనుపల్లి మండల పరిధిలోని శ్రీనివాసపురం గ్రామానికి చెందిన ఆర్ఎంపీ వైద్యులు పద్దం నరసింహారావు (31) గత కొంతకాలంగా మద్యానికి బానిసై అనారోగ్యం పాలయ్యాడు. తరచూ కడుపునొప్పి వస్తూ బాధపడుతూ ఉండడంతో మందులు వాడుతున్నాడు. ఈ క్రమంలోనే గత కొంతకాల కుటుంబ కలహాలు కూడా తోడై మానసిక వేదనకు గురై మనస్థాపం చెంది శనివారం రామచంద్ర రావు బంజర గ్రామ శివారు నాయకులగూడెం రోడ్డు వద్ద కలుపు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడి పడి ఉన్నాడు. అటువైపుగా వెళుతున్న వారు చూసి కుటుంబ సభ్యులకి సమాచారం అందించగా వెంటనే పెనుపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఆదివారం చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి వియ్యం బంజర పోలీసులు విచారణ చేపట్టారు.

## విశ్రాంత ఉద్యోగుల క్రీడా సాంస్కృతిక ఉత్సవాలు విజయవంతం కావాలి


### : మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 16 నుండి 18 వరకు సూర్యాపేట జిల్లా కోదాడ లో జరగనున్న రాష్ట్ర స్థాయి క్రీడా సాంస్కృతిక ఉత్సవాలకు సంబంధించిన బ్రోచెర్ ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం లోని తన నివాసంలో ఆదివారం విడుదల చేసారు . ఈ సందర్భంగా శ్రీ తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగుల లో మానసిక ఉల్లాసం కోసం ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సూర్యాపేట జిల్లా శాఖ మరియు కోదాడ శాఖ లను అభినందించారు . ఈ క్రీడా సాంస్కృతిక ఉత్సవాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ళ సీతారామయ్య , రాష్ట్ర కార్యదర్శి పైడిపల్లి శరత్ బాబు , ఖమ్మం జిల్లా అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య , ప్రధాన కార్యదర్శి మేధర మెట్ల సుబ్బయ్య , సూర్యాపేట జిల్లా శాఖ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి బి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు .

## ఆత్మహత్య చేసుకున్న రైతు దర్గయ్య కుటుంబానికి ఆర్థిక సాయం




**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**
కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర,ఆర్థిక భరోసా కల్పించి ఆత్మహత్య నివారణకు చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంక్షేమ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తూరు అనంత రెడ్డి,విజ్ఞాన్ స్కూల్ అధినేత కొత్తా శ్రీనివాసరావు తెలిపారు. రిటైర్డ్ జస్టిస్ చంద్ర కుమార్ ఆదేశాల మేరకు రైతు సంక్షేమ సమితి ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం తురకగూడెం గ్రామంలో ఆత్మహత్య చేసుకున్న రైతు బుర్ర దర్గయ్య (28) కుటుంబాన్ని ఆదివారం పరామర్శించి,పదివేల రూపాయల నగదును ఆర్థిక సాయంగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంట పండించడం కోసం తీసుకువచ్చిన అప్పుల వడ్డీ భారం భరించలేక బుర్ర దర్గయ్య ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని అన్నారు. బాలింతగా ఉన్న ధర్గయ్య భార్యకి మూడు నెలల పాప,ఏడు సంవత్సరాల బాలుడు ఉన్నారని,వారి ఆర్థిక పరిస్థితి చూసి చలించిన జస్టిస్ చంద్ర కుమార్ ఆత్మహత్య చేసుకున్న కుటుంబానికి ఆత్మస్థైర్యాన్ని కల్పించడం కోసం రైతు సంక్షేమ సమితి తరపున ఆర్థిక సాయం అందించారని వెల్లడించారు. భవిష్యత్ లోను సహాయ,సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు చెన్ను వెంకటరమణ,తెలంగాణ రైతు సంక్షేమ సమితి ప్రధాన కార్యదర్శి వంగూరి నరసింహ,ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్నాటి మల్లేష్,కన్నెబోయిన నరేష్,మాజీ సర్పంచ్ కన్నెబోయిన లింగయ్య,భారీ సురేష్,బుర్ర వెంకన్న,గురవయ్య,బుర్ర గోపి, బుర్ర మంగయ్య,రైతులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ దివ్యకారుణ్య తత్వాన్ని పెంపొందించుకోవాలి

**- కర్నూలు బిషప్ గోరంట్ల జ్యానేష్**

**- లోక రక్షకుని బోధనలు నవవసంతాన్ని నింపుతాయి... ఖమ్మం మేత్రాసనం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్.**

**-కరుణగిరి పుణ్యక్షేత్ర వేడుకల్లో ఇద్దరు బిషప్ ల ఆధ్యాత్మిక ప్రసంగాలు.**

**-ముగింపు వేడుకలకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి భారీగా హాజరైన భక్తజన సందోహం.**








**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**
సమాజంలో ప్రతి ఒక్కరూ దివ్య కారుణ్య తత్వాన్ని పెంపొందించుకోవాలని కర్నూలు బిషప్ జ్యానేష్ పిలుపునిచ్చారు. ఖమ్మం మేత్రాసనం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ సారధ్యంలో కరుణగిరి డైరెక్టర్ ఫాదర్ మ్యాత్యూవర ప్రసాద్ రాజు పర్యవేక్షణలో ఆదివారం కరుణగిరి ప్రాంగణంలో కరుణగిరి పుణ్యక్షేత్ర యాత్ర మహోత్సవముల ముగింపు వేడుకలకు కర్నూలు బిషప్ జ్యానేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఆధ్యాత్మిక ప్రసంగాన్ని అందించారు. ఈ సందర్భంగా కర్నూలు బిషప్ జ్యానేష్ తమ సందేశంలో సమాజంలో మనుషులంతా తమ తోటి వారి పట్ల కరుణ, శాంతితో మెలగాలని కోరారు. ఏసుప్రభు చూపిన మార్గం ప్రతి ఒక్కరిని విశిష్ట మానవులుగా తీర్చిదిద్దుతుందని పేర్కొన్నారు. ఏసుప్రభు ఎన్నెన్నో శ్రమలను అనుభవించి లోకంలో సన్మార్గం వెల్లివిరియడానికి అహర్నిశలు నిర్వహించిన కృషి ఫలితంగా సజ్జన మనస్తత్వం పెరిగిందని తెలిపారు. ఖమ్మం మేత్రారాసనం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ మాట్లాడుతూ లోక రక్షకుని బోధనలు నవవసంతాన్ని నింపుతున్నాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి జీవనగమనంలో కరుణామయుని అచంచల కారుణ్యతత్వం ఉన్నత స్థితిలో నిలుపుతుందని తెలిపారు. కారుణ్య నాధుని ప్రాంగణంలో పుణ్యక్షేత్ర ఉత్సవాల్లో విశ్వాసం, ఆధ్యాత్మికత వెల్లి విరిసిందని అన్నారు. కరుణగిరి వేడుకల్లో నాలుగు రోజులుగా వేలాది మంది భక్తులు పుణ్యక్షేత్రం పట్ల తమ అచంచల విశ్వాసానికి ప్రతిబింబించారని వివరించారు. కరుణగిరి డైరెక్టర్ ఫాదర్ మ్యాత్యూవరప్రసాద్ రాజు మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా కరుణగిరి ఉత్సవాలకు మహోన్నతమైన స్థానం ఉందని,ఈ వేడుకల్లో రెండు తెలుగు రాష్ట్రాల నుంచి అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం కరుణగిరి క్షేత్ర మహత్యాన్ని తెలియజేస్తుందన్నారు. పండుగ సమిష్టి దివ్య బలి పూజ అనంతరం కర్నూలు బిషప్ జ్యానేష్ ను ఖమ్మం మేత్రాసనం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్, కరుణగిరి డైరెక్టర్ ఫాదర్ మ్యాత్యూవరప్రసాద్ రాజు, విజె శౌరి, ప్రొక్రాటర్ సూరేపల్లి ఐజాక్, చాన్సలర్ జర్సీస్ , మత గురువులు గజమాలతో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. కరుణగిరి ప్రాంగణంలో గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న కరుణగిరి పుణ్యక్షేత్ర యాత్ర మహోత్సవములు ఆదివారంతో ముగిశాయి. ఈ వేడుకల్లో వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అందరినీ అలరించాయి. పురుషులకు, మహిళలకు నిర్వహించిన కోలాట పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న బిఆరెస్ నాయకుడుకి కేసీఆర్ సాయం

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



మాజీ ఖమ్మం టౌన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దోకుపర్తి సుబ్బారావు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న పార్టీ అధినేత కేసీఆర్ వైద్య ఖర్చుల నిమిత్తం పదిలక్షల చెక్కును సుబ్బారావుకు ఇచ్చిన కేసీఆర్ ఖమ్మం జైలు లో కేసీఆర్ A1 గా ఉన్నప్పుడు, A2 గా ఉన్న సుబ్బారావు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ కొప్పెర ఉపేందర్ , ప్రముఖ వైద్యులు శీలం పాపారావు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



ఖమ్మం నగరంలో ప్రకాష్ నగర్ ప్రొఫెసర్ జయశంకర్ పార్క్ ఎదుట చలివేంద్రాన్ని ప్రముఖ వైద్యులు శీలం పాపారావుతో కలిసి 29వ డివిజన్ కార్పొరేటర్ కొప్పెర ఉపేందర్ ప్రారంభించారు . ఈ సందర్భంగా కార్పొరేటర్ ఉపేందర్ మాట్లాడుతూ.. ఇటీవల మరణించిన హెడ్ కానిస్టేబుల్ సైదేశ్వర్ రావు గుర్తుగా కుమారుడు చైతన్య సాయి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు . రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో దడల రఘు , చింతల వెంకన్న , అందెల సాయి , పత్తికొండ శ్రీను , ఆవుల ఉపేందర్ , మంగ , ధనలక్ష్మి , రఘుపతీ , సైదన్న రావు , ఎం.కె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు .

# కొత్తగూడెం ఏరియా సింగరేణి ఆధ్వర్యంలో దుద్దిళ్ల శ్రీపాద రావు జయంతి వేడుకలు




కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ )– కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయము లో స్వర్గీయులు దుద్దిళ్ల శ్రీ పాద రావు జయంతి వేడకను నిర్వహించారు .ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ఉన్నత విలువలకు, నీతి నిజాయితీలకు ప్రతిరూపంగా మాజీ స్పీకర్ కీర్తిశేషులు దుద్దిళ్ల శ్రీపాదరావు నిలుస్తారని, ఆయన జీవితం అందరికీ ఆదర్శప్రాయమని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కు ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసన సభకు స్పీకర్ గా వ్యవహరించి అధికార, ప్రతిపక్ష పార్టీ నాయకులతో మంచి పేరు తెచ్చుకున్న వ్యక్తి అని కొనియాడారు. తెలంగాణ ప్రాంత నేతగా ఆయన ప్రజల మనసుల్లో చిరకాలం గుర్తుండిపోతారని, తన రాజకీయ జీవితం మొత్తం ప్రజలకు అంకితం చేసి, ప్రజాసేవకే ప్రథమ ప్రాధాన్యత ఇచ్చారని, ప్రతిపక్షాలు కూడా ఆమోదించి ప్రశంసించిన స్పీకర్ గా చరిత్రలో నిలిచిపోయారని ఈ సందర్భంగా ఆదివారం ఉదయం జరిగిన శ్రీ దుద్దిళ్ల శ్రీపాదరావు జన్మదినోత్సవ వేడుకల్లో ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిఎం తో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ వి మల్లికార్జున రావు, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్, ఎస్ఓటు జిఎం జి.వి. కోటి రెడ్డి, ఏజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ, ఇంచార్జ్ క్వాలిటీ డిపార్ట్మెంట్ మదన్ మోహన్, ఎస్ఈ (ఐఈడి) కే.ఆర్.నాగభూషణం, సీనియర్ పిఓ ఎం. మురళీ, సింగరేణి సేవ సమితి కోఆర్డినేటర్ సిహెచ్. సాగర్, గోవింద్ సత్యనారాయణ మరియు జిఎం కార్యాలయంలోని ఇతర ఉద్యోగులు, అధికారులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నేత వెంకటరెడ్డి



జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)–మండలంలోని పాపకొల్లు గ్రామ వాసి కడియాల సత్యనారాయణ చిలకమ్మ దంపతుల కుమారుని వివాహ వేడుకలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి పాల్గొన్నారు. నూతన వధూవరులు దినేష్ నిఖిత లకు వెంకటరెడ్డి వివాహ శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్మరాజుల వెంకటనారాయణ,మద్దిశెట్టి వంశీ,కొదుమూరి కోటేశ్వరరావు, నిమ్మటూరి కనకయ్య,అమృ నాయక్,కడియాల శ్రీను,మాడుగుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# యాకుబ్ జ్యూస్ స్టాల్ ప్రారంభించిన ఎస్సై రమణా రెడ్డి



లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్ )– యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి కొరకు నూతన వ్యాపారాలు ప్రారంభించడం శుభ పరిణామమని లక్ష్మీదేవిపల్లి ఎస్సై రమణారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని సంజయ్ నగర్ పరిధిలో గల జాతీయ రహదారిపై విలేకరి యాకుబ్ పాషా(బడే)స్వశక్తితో ఏర్పాటు చేసుకున్న జ్యూస్ స్టాల్ ను ప్రారంభించి,వ్యాపారం దిన దినాభివృద్ధి సాధించి మంచి లాభాలు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవిపల్లి మండల యూత్ ప్రెసిడెంట్ జాలరపు ఈశ్వర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కపల్లి ప్రసాద్, బిల్లా, తాహేర్ , డీసీఎం రమేష్, బొమ్మసాని సర్వేశ్వరరావు, దిల్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఉరేసుకొని రిటైర్డ్ ఎస్ఐ ఆత్మహత్య



కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)–3 టౌన్ ఎస్ఐ గా పనిచేసి రిటైర్డ్ అయిన ఖాజా (65) ఆదివారం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన లక్ష్మీదేవిపల్లి మండలంలోని ఎదురుగడ్డ గ్రామంలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. త్రీ టౌన్ ఎస్ఐ గా పని చేస్తూ. గత కొన్ని నెలల క్రితం రిటైర్డ్ అయిన ఖాజా ఎదురుగడ్డలో నివసిస్తున్నాడు. అయితే భార్య అనారోగ్యం.. పిల్లలు సెటిల్ కావట్లేదనే మనోవేదనకుతో ఆయన తన ఇంటి వద్దనే చీరతో ఉరేసుకుని మృతి చెందినట్లు లక్ష్మీదేవిపల్లి ఎస్ఐ రమణారెడ్డి తెలిపారు. ఖాజాకి ఒక అమ్మాయి, ఒక అబ్బాయి ఉన్నారు. విషం తెలుసుకున్న డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, సీఐ శ్రీనివాసరావు అక్కడికి చేరుకొని మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించి, కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పెద్దమ్మతల్లిని అధికసంఖ్యలో దర్శించుకున్న భక్తులు



పాల్వంచ రురల్ ,సూర్య (మేజర్ న్యూస్ )– శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) ఆదివారం సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండే పరిసర గ్రామాలే కాక జిల్లా నలుమూలల నుండేకాక ఇతర జిల్లాల నుండి భక్తులు అధికసంఖ్యలో విచ్చేసినారు. తమను చల్లగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించినారు. అన్నప్రాశనలు, వాహనపూజలు, తలనీలాలు,అమ్మవారికి ఒడిబియ్యం, చీరలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదములను స్వీకరించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాదములు , మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి ఆదేశాలతో ఏర్పాటు చేయటం జరిగింది .



# పెట్రోల్ బంక్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్



జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)మండలంలో తల్లాడ కొత్తగూడెం ప్రధాన రహదారి ప్రక్కన,సీతారామ ప్రాజెక్టు క్యాంప్ ఆఫీస్ సమీపంలో నూతనంగా నిర్మించిన పెట్రోల్ బంక్ ను వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. వ్యాపార రంగంలో పెట్రోల్ బంకు నిర్వాహకులు నాణ్యత ను పాటిస్తూ దిన దినాభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు దొండపాటి శ్రీనివాస్ (వాసు)కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్,మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు,మాలోత్ విగ్నేష్,వేల్పుల నరసింహారావు,మాజీ ఎంపీపీ బానోతు లాలూ నాయక్,రామిశెట్టి నాగేశ్వరరావు,రాంబాబు,మెంతుల కృష్ణ,ధరవత్ రాంబాబు,లచ్చు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

